జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT


Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 311 విశాఖపట్నం మంగళవారం 26 జులై 2022 8 పేజీలు వెల : 5.00

# ఎవరి లెక్కేంటీ..?



విజయవాడ, జూలై 25, :ఆంధ్రప్రదేశ్ రాజకీయం ఎప్పుడూ హీట్ గానే ఉంటుంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన ఒకట్రెండు నెలలు మినహా ఆ తర్వాత అంతా రాజకీయమే కనపడుతుంది. వినపడుతుంది. ఎన్నికలకు రెండేళ్లు ముందు ఏపీలో పాలిటిక్స్ హీటెక్కిందనడం వెర్రితనమే. నిత్యం రాజకీయం నలనల మరిగిస్తుండటమే ఆంధ్రప్రదేశ్ లో పార్టీల ప్రధాన లక్ష్యం. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు సార్లు ఎన్నికలు జరిగాయి. పొరుగున ఉన్న తెలంగాణలో ఒకే పార్టీ రెండు సార్లు గెలిచినా, ఏపీలో మాత్రం ప్రజలు మార్పు కోరుకున్నారు. ఈ సారి మార్పు కోరుకుంటారా? లేదా? అన్న చర్చ జరుగుతుంది. 2014లో చంద్రబాబు పాలనను ప్రజలు చూశారు. ఆయన ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. కలల్లో విహరింప చేశారు. అమరావతి రాజధానిగా చేసి మిగిలిన ప్రాంతాలను విస్మరించారు. హైదరాబాద్ తరహాలోనే చంద్రబాబు ఐడియాలు సాగాయి. చివరకు హైకోర్టును కూడా రాయలసీమకు కేటాయించలేదు. ఇక రాజధాని అమరావతి అభివృద్ధి బాబు హయాంలో జరగలేదు. తాత్కాలిక భవనాలు నిర్మించారు. పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. సంక్షేమ పథకాలను పెద్దగా పట్టించుకోలేదు. అన్ని వర్గాల్లో అసంతృప్తి బయలుదేరి చివరకు చంద్రబాబు గతంలో ఎన్నడూ లేని విధంగా దారుణంగా పార్టీని ఓటమి బాట పట్టించారు. బాబుకు రివర్స్... ఇప్పుడు జగన్ పాలన చూస్తున్నారు. అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి సంక్షేమం వైపు జగన్ చూస్తున్నారు. అమరావతిని పక్కన పెట్టేశారు. మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చినా అది కూడా ఇంతవరకూ వివిధ కారణాలతో సాధ్యపడలేదు. పోలవరం ప్రాజెక్టు కూడా వచ్చే రెండేళ్లలో పూర్తయ్యే అవకాశాలు కన్పించడం లేదు. అన్నీ అడ్డంకులే. ఆ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ఇటు జగన్, అటు చంద్రబాబు విఫలమయ్యారన్న ఆరోపణలు ఎన్నికల సమయంలో ఎదుర్కొనక తప్పదు. ఇక ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. అప్పులు ఏడు లక్షల కోట్లకు చేరాయి. జగన్, చంద్రబాబు పాలనను చూసిన ప్రజలు ప్రత్యామ్నాయంగా పవన్ కల్యాణ్ ను కోరుకుంటారా? అంటే చెప్పలేని పరిస్థితి. సినిమా హీరోలపై వీరాభిమానం ఉన్నప్పటికీ రాజకీయాలకు వచ్చేసరికి ప్రజలు మొగ్గు చూపరు. అందులోనూ ఏపీలో పవన్ కల్యాణ్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకో?వడం కష్టమేనన్నది విశ్లేషకుల అంచనా. గత ఎన్నికల కంటే ఓటింగ్ శాతం పెంచుకోవచ్చేమో కాని, అధికారం చేపట్టే దిశగా పవన్ వైపు ప్రజలు మొగ్గు చూపుతారనుకోవడం అత్యాశే అవుతుంది. ఇప్పుడు ప్రజలు ఎవరి పక్షాన మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడున్న మూడ్ ను బట్టి చంద్రబాబును నమ్మరు. పవన్ ను పట్టించుకోరు. జగన్ కు మరోసారి అవకాశం ఇవ్వడానికి ఇష్టపడరు. అయితే పోలింగ్ రోజు ఎవరి స్ట్రాటజీ ఫలిస్తే వారిదే అధికారం. అది ఎవరైనా కావచ్చు.


## ర్యాపేజ్ ఫార్మట్‌లో 2024 ఒలంపిక్ క్రీడలు..



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ ఒలంపిక్ క్రీడల్లో సరికొత్తగా ర్యాపేజ్ పద్ధతిలో క్రీడాకారులకు అవకాశం ఇస్తున్నట్లు ప్రపంచ అథ్లెటిక్ ప్రసిడెంట్ సెబాస్టియన్ కో తెలిపారు. క్రీడాకారులు వ్యక్తిగత ట్రాక్‌తో 200 మీటర్ల నుంచి 1500 మీటర్ల దూరంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా పారిస్ ఒలంపిక్‌లో పాల్గొనే అవకాశం కల్పించింది. క్రీడల్లో సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలికేలా ర్యాపేజ్ ఫార్మాట్‌లో క్రీడాకారుడు మొదటి రౌండ్‌లో అర్హత సాధించలేక పోతే రెండో రౌండ్ అర్హత సాధించడానికి వీలు కల్పిస్తుంది. ర్యాపేజ్ రౌండ్‌లో పాల్గొని సెమీ ఫైనల్స్ కు అర్హత సాధించవచ్చు. ఈ ఫార్మాట్‌ను కుస్తీ మరియు ఫెన్సింగ్ క్రీడాకారులు ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల అథ్లెట్స్ కు సరికొత్త పద్ధతిలో ఆడిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ర్యాపేజ్ పద్ధతిలో క్రీడల్లో పాల్గొనే క్రీడాకారుడు కనీసం రెండు సార్లు అర్హత సాధిస్తే ఫైనల్స్‌కు అర్హత సాధించింది. అథ్లెట్లు మరియు ఇతర ప్రసార కర్తలతో సంప్రదించిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. **(మిగతా 2లో..)**

## అభివృద్ధికి ఆటంకంగా ప్రతిపక్షాలు..

**దుష్ట రాజకీయాలతో అడ్డంకులు, ప్రధాని మోదీ ఆరోపణ**



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: సమాజం, దేశం ప్రయోజనాల కంటే తమ రాజకీయ ప్రయోజనాలే ప్రధానమని ప్రతిపక్షాలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యుడు హర్మోహన్ 10వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయలేక పోయాయి. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం చేస్తున్న పనులకు అడ్డంకులు తెస్తున్నాయన్నారు.అప్పట్లో వారు తీసుకున్న నిర్ణయాలు అమలు చేయలేదు. అవే నిర్ణయాలను ఇప్పుడు అమలు చేస్తుంటే దానిని వ్యతిరేకిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్లాంటి రాజకీయాలను దేశ ప్రజలు ఇష్టపడరని ప్రధాని అన్నారు. దేశ కొత్త అధ్యక్షురాలిగా ద్రౌపది ముర్మ ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా గిరిజన సమాజానికి చెందిన మహిళ దేశానికి నాయకత్వం వహించబోతున్నారు అని అన్నారు.

## రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ: దేశ అత్యున్నత పీఠంపై ద్రౌపదీ ముర్మ ఆసీనులయ్యారు. భారత 15వ రాష్ట్రపతిగా ముర్మ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా దేశం నలుమూలల నుంచి ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. నూతన రాష్ట్రపతికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. దేశానికి ఇదొక ఉద్వేగభరిత క్షణమని హర్షం వ్యక్తం చేశారు.

## పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలి: జగన్

తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూరుస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎక్సైజ్, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, భూగర్భ గనులు, అటవీ పర్యావరణశాఖ అధికారులతో సమీక్ష జరిపారు. సీఎంకు అధికారులు వివరాలు అందించారు. పన్నుల వసూళ్లలో పారదర్శకత, పన్నుల విభాగంలో నాణ్యమైన సేవలకు ఉద్దేశించిన పలు నిర్ణయాల అమలుపై సీఎం సమీక్షించారు. పన్నుల విభాగంలో డేటా అనలిటిక్స్ సెంటర్ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే...:

మరింత పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థత పెంచి న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం లేకుండా, ఆదాయాలు నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పన్ను చెల్లింపుదారుల ఫిర్యాదులు, అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి రాబడులు ఎప్పటికప్పుడు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.తప్పుడు బిల్లులు లేకుండా, పన్ను ఎగవేతలకు ఆస్కారం లేకుండా మంచి విధానాలను రూపొందించుకోవాలన్నారు.ప్రస్తుతం ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలన్నారు.



**ఎక్సైజ్ శాఖపైనా సీఎం సమీక్ష.**


అక్రమ మద్యం తయారీ, రవాణాలను నిరోధించాలన్నారు.బెల్టుషాపులు, గ్రామాల్లో అక్రమ మద్యం నిరోధంలో మహిళా పోలీసులది కీలకపాత్ర దీనిపై గ్రామ సచివాలయంలో మహిళా పోలీసుకు సంబంధించి ఒక ఎస్‌ఓపీ రూపొందించాలన్నారు.అక్రమ మద్యం తయారీ, అమ్మకాలకు సంబంధించి క్రమం తప్పకుండా వారి నుంచి నివేదికలు తీసుకోవాలని జగన్ అన్నారు. **(మిగతా 2లో..)**

## ఆగస్టు1 నుంచి గరీబ్ యోజన ఉచిత బియ్యం..

**రేషన్ షాపుల వ్యవస్థ కొనసాగింపు**



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: గత మూడు నెలలుగా నిలిచిపోయిన కేంద్ర ప్రభుత్వ ప్రధామంత్రి గరీబ్ కల్యాణ అన్నయోజన పథకం ఉచిత బియ్యం ఆగస్టు1 నుంచి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసేందుకు సోమవారం మంత్రివర్గ ఉప సంఘం చేసిన సిఫార్సులకు సీఎం జగన్ ఆమోదం తెలిపారు. దీంతో గత మూడు నెలలుగా నిలిచిపోయిన ఈ పథకాన్ని తిరిగి పునరుద్ధరించినట్లయింది. అయితే రాష్ట్రంలోని 1.46 కోట్ల కార్డుదారులకు కాకుండా 89 లక్షల కార్డుదారులకే కేంద్ర ఉచిత బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ప్రస్తుతం ఆగస్టు నెలకు సంభధించిన బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తుండగా గత మే, జూన్, జూలై నెలల్లో పంపిణీ చేయని బియ్యంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయలేదు. **(మిగతా 2లో..)**



## ర్యాపేజ్ ఫార్మట్‌లో 2024 ఒలంపిక్ క్రీడలు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఈవెంట్‌లో అడ్వాన్స్ సిస్టమ్‌తోపాటు ర్యాపేజ్ యొక్క ఫార్మాట్‌ను ముందుగానే ప్రకటించి ప్రకటిస్తామని చెప్పారు. అంతేగాక వచ్చే ఏడాది బుడాస్పెట్‌లో ఆగస్టు 19 27 వరకు జరుగనున్న క్రీడల ప్రారంభోత్సవంలో వెయ్యి మీటర్ల మారథాన్, సంయుక్తంగా, వాకింగ్ అథ్లెట్స్ పోటీలను ప్రారంభిస్తున్నట్లు ఒలంపిక్ ప్రకటించింది. క్రీడాకారుని ప్రవేశ ప్రమాణాల్లో 50శాతం కోటాతోపాటు వైల్డ్ కార్డ్ ఎంట్రీ కూడా ఉంటుందని ప్రకటించారు.

## ఆర్టీసీ డోర్ డెలివరీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రారంభం



గోకవరం జులై 25 ప్రజా పాలన ప్రతినిధి :ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవం లో బాగంగా గోకవరం డిపో లో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిపో మేనేజర్ రామన్న దొర ఆధ్వర్యంలో డోర్ డెలివరీ ప్రచార కార్యక్రమం లో 9 మంది యూనియన్ నాయకులు వారి బంధువులకు పార్సిల్స్ పంపించి ఆర్టీసి యాజమాన్యం చేపట్టిన కార్యక్రమంలో భాగస్వామ్యం చెందారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి పైడిమళ్ళ లక్ష్మణ్, జాయింట్ కార్యదర్శి అక్కిరెడ్డీ కృష్ణ, అసిస్టెంట్ కార్యదర్శి పడాల బంగారయ్య, సిసిఎస్ డెలిగేట్ అప్పాజీ, డ్రైవర్ అసోసియేషన్ ట్రెజరెర్ నల్లా వీరబాబు, ఎన్ ఆర్ కె దొర, అంబటి నాగు, నీలిమ, సుబ్బలక్ష్మి, అబ్బులు, ఏ.డి.సి ఆర్ వి రావు, కే వి రత్నం పాల్గొన్నారు.

## షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొని బేధంపూడి కృష్ణ మృతి



గోకవరం జులై 25 ప్రజాపాలన ప్రతినిధి :షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొని బేధంపూడి కృష్ణ మృతి చెందిన సంఘటన సోమవారం గోకవరం మండలం లో జరిగింది. స్థానిక పోలీసులు కథనం ప్రకారం మండలంలోని కృష్ణుని పాలెం గ్రామానికి చెందిన బేధంపూడి కృష్ణ ( 65) సోమవారం తెల్లవారుజామున రిక్షా తో కృష్ణుని పాలెం నుండి గోకవరం వెళుచుండగా గోపికృష్ణ కళ్యాణ మండపం వద్దకు వచ్చేసరికి వెనక నుండి షిఫ్ట్ డిజైర్ కారు అతివేగంగా వచ్చి బేదంపూడి కృష్ణ రిక్షాను డీ కొట్టడంతో కృష్ణ సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఏఎస్ఐ రాంబాబు నాయక్ తెలిపారు. మృతులు కుమారుడు రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలి: జగన్

(మొదటి పేజీ తరువాయి)

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపైనా సమీక్ష**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్న సీఎం

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్న అధికారులు

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, ఎమ్మార్వో, ఎండీఓ, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలతో పాటు అవినీతి జరగడానికి అవకాశం ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై మరింత ఫోకస్ పెట్టాలన్న సీఎం

14400 ఏసీబీ నెంబరుతో పోస్టర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశం

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్పష్టంగా కనిపించేలా ఈ నెంబరుపోస్టర్‌ను డిస్‌ప్లే చేయాలని ఆదేశం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఈ నెంబరు డిస్‌ప్లే చేయాలి

పటిష్టమైన చర్యలు ద్వారానే అవినీతిని రూపుమాపగలుగుతామన్న సీఎం

14400 ఫోన్ కాల్స్‌ను రిసీవ్ చేసుకోవడంతో పాటు వాటికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్టుపై కూడా పక్కాగా ఉండాలన్న సీఎం

గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయన్నది పోస్టర్ల రూపంలో డిస్‌ప్లే చేయాలన్న సీఎం

రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్ధమయ్యేలా పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలన్న సీఎం

అప్పుడే ప్రజలు ముందుకు వస్తారన్న సీఎం

51 గ్రామాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయన్న అధికారులు

మరో 650 గ్రామాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్న అధికారులు

వీటికి అదనంగా 2వేల గ్రామాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ కోసం అక్టోబరు2, 2022 నాటికి సిద్ధం చేస్తామన్న అధికారులు

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్న సీఎం

**అటవీ పర్యావరణ శాఖపైనా సీఎం సమీక్ష**

త్వరలోనే రెడ్ శాండిల్ ఆక్షన్-గ్లోబల్ టెండర్ కోసం కేంద్రం నుంచి అనుమతులు లభించనున్నాయన్న అధికారులు.

ప్రస్తుతం అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న స్టాక్‌ను భద్రపరచడంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్న సీఎం

ప్రతి నెలా స్టాక్‌కు సంబంధించిన వివరాలు చెక్ చేసుకుంటూ... వివరాలు నమోదు చేయాలన్న సీఎం

పక్కాగా స్టాక్ వెరిఫికేషన్ చేయాలన్న సీఎం

**అగ్రిగోల్డ్ ఆస్తుల వేలంపైనా సమీక్ష**

గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు రూ.905.57 కోట్ల డబ్బును చెల్లించిందన్న సీఎం

అన్ని రకాల వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలన్న ముఖ్యమంత్రి

ఈ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి(ఎక్సైజ్ శాఖ) కె నారాయణస్వామి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ సమీర్ శర్మ, అటవీ పర్యావరణశాఖ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ (ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి సాయి ప్రసాదరావు, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్, ఏపీ జెన్‌కో ఎండీ బి శ్రీధర్, ఆర్ధికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఏపీసీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1 నుంచి గరీబ్ యోజన ఉచిత బియ్యం..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ ఉచిత బియ్యం పంపిణీపై మంత్రి వర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలను మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు సోమవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరించారు. ఆగస్టు 1 నుండి పీఎంజీకేవై పథకం క్రింద ఉచిత బియ్యాన్ని రాష్ట్రంలోని 2.68 కోట్ల మంది నిరుపేదలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో జాతీయ ఆహార భద్రతా పథకం అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పీఎంజీకేవై ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ఏప్రిల్ 2020 నుండి మార్చి 2022 వరకూ రాష్ట్రంలో కొనసాగించడం జరిగిందన్నారు. అయితే కోవిడ్ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన నేపథ్యంలో కేంద్రం అందజేసే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోని నిరుపేదలకు లబ్ధిచేకూర్చాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించిందన్నారు. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు మేరకు విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాలుగా గుర్తించిన ఏడు జిల్లాలు రాయలసీమలోని 4 జిల్లాలు, ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలోని 1.67 కోట్ల మందితో పాటు మిగిలిన పూర్వపు 6 జిల్లాలలోని 89.20 లక్షల ఎస్.సి., ఎస్.టి.లకు మరియు 24.60 లక్షల ఏఏవై కార్డుదారులకు ఈ పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అయితే తిరుపతి, విశాఖపట్నం కార్పొరేషన్లను ఈ పథకం నుంచి మినహాయించినట్లు తెలిపారు. అయితే నూతనంగా ఏర్పడిన ప్రకాశం జిల్లాలోని నిరుపేదలకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మొత్తం 2.68 కోట్ల మందికి ఈ ఉచిత బియ్యాన్ని మధ్యాహ్నం 3.30 గంటల నుండి సాయంత్రం వరకూ రేషన్ డిపోల వద్దే పంపిణీచేయడం జరుగుతుందన్నారు. సంబందిత కూపన్లను ముందుగానే లబ్దిదారులు అందరికీ వాలంటీర్ల ద్వారా పంపిణీచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదిలావుండగా రాష్ట్రంలో ప్రస్తుతం 4.23 కోట్ల మంది లబ్దిదారులకు పి.డి.ఎస్. ద్వారా ఒక రూపాయికే కిలో బియ్యం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని మంత్రులు వెల్లడించారు. ఈ పథకం యధావిధిగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఇళ్ల వద్దకే వాహనాల ద్వారా బియ్యం పంపిణీచేయడం జరుగుతుందన్నారు. పి.డి.ఎస్.ద్వారా లబ్దిపొందే 4.23 కోట్ల మందిలో పిఎంజికెఎవై లబ్దిదారులు 2.68 కోట్ల మంది కూడా ఉన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అర్హులు అందరికీ పిఎంజికెఎవై పథకాన్ని వర్తింపచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన మంత్రికి లేఖ వ్రాశారన్నారు. నీతిఆయోగ్ సిఫార్సుల మేరకు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు చేసిన పలు ప్రయత్నాల మేరకు మరియు మంత్రి వర్గ ఉప సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రంలో పిఎంజికెఎవై పథకం అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు ఏళ్లలో 12 వేల కోట్లు ఈ శాఖ ద్వారా వెచ్చిస్తే కేవలం మూడేళ్లలో తమ ప్రభుత్వం 16 వేల కోట్ల మేర వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. నూతనంగా 7,051 కార్డులను జారీచేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కరోనా సమయంలో రాష్ట్రంలో కోటి 46 లక్షల రేషన్ కార్డులుంటే కేంద్రం 89 లక్షల కార్డులకు మాత్రమే బియ్యం ఇచ్చిందని తెలిపారు. కేంద్రం ఇచ్చే 89 లక్షల కార్డులకి బియ్యం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ప్రతి నెలా ఇచ్చే రేషన్‌కి అదనంగా కేంద్రం ఇచ్చే కార్డుల బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. రేషన్ షాపులను మూసేస్తామని వస్తున్న వాదనలు అ్యస్తమన్నారు. కొందరు ప్రజల్లో అపహాలు సృష్టిస్తున్నాయని, రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు తొలగించలేదన్నారు. కొత్తగా 7 లక్షల కార్డులు మంజూరు చేశామని గుర్తు చేశారు. సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ గిరిజాశంకర్, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ ఎం.డి. వీరపాండ్యన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గోకవరంలో జగనన్న కాలనీ స్థల సేకరణలో వింత వైఖరి



గోకవరం జులై 25 ప్రజా పాలన ప్రతినిధి :తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ రోడ్డులో (డి )పట్టాల భూముల కొనుగోలు నిలిపివేసే ప్రయత్నంకొత్తగా తెరపైకి కృష్ణుని పాలెం గ్రామ పరిధిలోని భూములు గోకవరంలో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో జగనన్న కాలనీలు అనే నినాదంతో ఈ వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమం మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా గోకవరం మరియు కొన్ని గ్రామాల్లో ఇళ్ల స్థలాల ప్రక్రియ ప్రారంభం కాలేదు నేడు రేపు అంటూ కాలయాపన చేస్తూ ఎట్టికేలకు తిరిగి ఈ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని ఆశ చూపించడం జరిగింది. గత మూడు నెలల నుండి తాసిల్దార్ మరియు రెవెన్యూ సిబ్బంది గోకవరం గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 1-2 లో సుమారు 23 ఎకరాల అసైన్డ్ (డి) పట్టా భూములు తీసుకునుటకు ప్రక్రియ ప్రారంభించి ఎకరానికి 25 లక్షలు రూపాయలు కు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించుటకు అధికారులు రంగం సిద్ధం చేశారు సదరు అసైన్డ్ భూమి అమ్మటకు ఎస్సీ మాల మాదిగలు అందరూ వారి యొక్క అంగీకారం తెలియజేశారు ఇళ్ల స్థలాల ప్రక్రియ ఒక కొలిక్కి వస్తున్న తరుణంలో ఈ ప్రక్రియను అంతా పక్కనపెట్టి గోకవరం గ్రామానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణుని పాలెం పంచాయితీ పరిధిలో సుమారు ఎకరాకు 45 లక్షలు అధిక ధర చొప్పున 25 ఎకరాలు కొనుగోలుకు ముందడుగు వేసింది గోకవరం గ్రామాన్ని ఆనుకుని ఉన్న డి పట్టా భూమి సుమారు 25 లక్షల రూపాయల తక్కువ ధరకు వస్తుంటే ఆ భూములను తిరస్కరించి పక్క పంచాయతీ పరిధిలో ఉన్న భూములను అధిక రేటుకు కొనుగోలు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు అలాగే గతంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ భూములు విషయంలో కూడా ఇదే రకమైన కుంభకోణం జరిగిందని ఈ వ్యవహారం అంతా గోకవరంలోని వైసీపీ నేత కనుసన్నల్లో జరుగుతుందని ఈ భారీ కుంభకోణం ప్రయత్నం ఇంతటితో విరమించి నివాసానికి ఆమోదయోగ్యమైన తంటికొండ రోడ్డులోని డి పట్టా భూములను కొనుగోలు చేసి లబ్ధిదారులకు వెంటనే స్థలాలు ఇప్పించాలని లేకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు గునుపే భరత్ ,ఈది అశోక్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్తా చిట్టి బాబు, టౌన్ సెక్రటరీ గున్నూరు లాజర్, మోటపర్తి ఆనంద్ , చింతాటి వెంకన్న, చీకట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను అందజేసిన సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు



గోకవరం జూలై 25 ప్రజా పాలన ప్రతినిధి : విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు అందజేశారు. సోమవారం గోకవరం మండలం కృష్ణునిపాలెం మెయిన్ విలేజ్ లో ఉన్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న జగనన్న విద్యా కానుకను కృష్ణునిపాలెం సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాయకులు మండిగ గంగయ్యగారు, అంబటి బాపిరాజు , బాతు బాపిరాజు , కారం సత్తిబాబు, రౌతు సాయి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మచిలీపట్నం కలెక్టరేట్ : 25 జులై ప్రజాపాలన :వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్‌చేపట్టాలని, తద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన స్పందనలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేకాధికారులు ప్రతి రోజు 2 లేదా 3గ్రామాలను సందర్శించాలి. ఈ వారం అంతా గ్రామాల్లో తిరగాలి, మండలంలో అన్ని గ్రామాలు కవర్ చేయాలి. వర్షాకాలం సీజనల్ వ్యాధుల నివారణకు తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయాలని, దోమల లార్వా నశింపచేయుటకు నీటికుంటలు, డ్రైనేజ్ ఆయిల్ బాల్స్ చల్లించాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలన్నారు. బ్లీచింగ్‌చల్లించాలన్నారు. ఫోటోలు, వీడియోలు వాట్సాప్ గ్రూపుల్లో పెట్టాలన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ టెస్టింగ్ నిర్వహించి నివేదికలు సమర్పించాలన్నారు. ఇవన్ని రెగ్యులర్ గా జరగాలన్నారు. శనివారం మండల ప్రత్యేకాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని శానిటేషన్ గృహనిర్మాణం, ఓటీఎస్, రీఓపెన్ కేసులు తదితర అంశాలపై మండల వారీ సమీక్షిస్తామన్నారు. పీఎం కిసాన్ పథకం పొందుతున్న రైతులందరు ఈకేవైసీ తప్పని సరిగా చేయించాలి. ఇప్పటిదాకా 50 శాతంజరిగింది. నూరు శాతం జరగాలన్నారు. ఈ నెల 27న డిఆర్సీ సమావేశం జరుగుతుందని, అధికారులు బాగా సిద్దపడాలని ముఖ్యంగా వ్యవసాయ అనుబంధశాఖలు, గృహనిర్మాణం, రీసర్వే, ఇరిగేషన్ ఉపాధిహామీ శాఖల ప్రగతి సమీక్షిస్తారని తెలిపారు. మండలాల్లో ఈరోజు స్పందన గ్రీవెన్స్ ఎన్ని వచ్చాయి. ముఖ్యంగా ఏఏ సమస్యలపై ఎక్కువగా వచ్చాయి అనికలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో కోవిడ్ వ్యాక్సినేషన్ వేగం చేయాలి, ముఖ్యంగా ప్రికాషనరీ డోస్ అందరికీ పూర్తిచేయాలి. నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధి పనుల్లో వేగవంతం గావించాలి. సంబంధిత అధికారులు, సచివాలయసిబ్బంది పాఠశాలలు తనిఖీ చేయాలి.

స్పందన అర్జీలు :-

అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామానికి చెందిన జొన్నకుటి రమ్య తమకు గల 2.25 ఎకరాల భూమికి వెళ్లేదారి కాలువ గట్టును ఆక్రమించి ఇల్లు నిర్మించారని, కాలువ గట్టుపై ఆక్రమణ లేకుండా దారి కల్పించాలని కోరతూ స్పందనలో అర్జీ సమర్పించారు. కృత్తివెన్ను మండలం చిన్నపాండ్రాక గ్రామానికి చెందిన పూర పాండురంగారావు తన భూమి 30 సెంట్లువ్యవసాయ భూమిని కొంత జాతీయ రహదారికి సేకరించారని, మిగతా భూమికి పట్టాదారు పాస్బుక్ ఇప్పించాలని కోరుతూ స్పందనలో అర్జీ సమర్పించారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామానికి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు తమ ఇంటి స్థలం సర్వే చేయించిఆక్రమించిన పంచాయతీ రోడ్డు విడిపించాలని కోరుతూ స్పందనలో అర్జీ సమర్పించారు. స్థానిక జవ్వారుపేటకు చెందిన మహిళ షమీవున్నీసా తన భర్త 3 ఏళ్ల క్రితం మరణించారని, ఎలాంటి ఆధారంలేదని కోరగా సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గూడూరు మండలం కంచా కోడూరు గ్రామంలో దేవాదాయ శాఖ అనుమతి లేకుండా భోగేశ్వర స్వామి, చెన్నకేశ్వరస్వామి వార్ల దేవాలయ భూముల్లో నుండి స్మశానానికి రోడ్డు వేశారని, న్యాయ స్థానం ఉత్తర్వులకువ్యతిరేకంగా రోడ్డు వేసినందున పంచాయతీ వారిపై చర్యలు గైకొనాలని కోరుతూ దావు ఆదినారాయణరావు స్పందనలోఅర్జీ దాఖలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ముడా వీసీ బి.నారాయణ రెడ్డి, ఆర్డిఓ ఐ.కిషోర్ కలెక్టర్తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించగా, డ్వామా పీడీ జివి.సూర్యనారాయణ, హౌసింగ్ పీడీ కె.రామచంద్రన్, డిఎంఅండ్‌హెచ్ డా.గీతాబాయి, డిఇఓ తహెరా సుల్తానా పాల్గొన్నారు.

## స్పందనలో 190 ఫిర్యాదుల స్వీకరణ



భీమవరం, జూలై.25 (ప్రజాపాలన ప్రతినిధి) :స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ప్రతీ దరఖాస్తును నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆర్జీ దారులకు సంతృప్తికరమైన సేవలు అందించాలని జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జాయింటు కలెక్టరు వివిధ సమస్యల పరిష్కారంకోసం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ స్పందనలో అందిన వినతుల పరిష్కారం అర్జీదారులు సంతృప్తిచెందేలా ఉండాలని అన్నారు. ఆర్జీలు తిరిగి రీ ఓపెన్ అయ్యే అవకాశం లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఒకే సమస్యపై రెండవ సారి స్పందనలో పిర్యాదు రాకుండా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 190 దరఖాస్తులు వచ్చాయని వీటన్నిటిని త్వరితగతిన పరిష్కరించాలని జాయింటు కలెక్టరు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.కృష్ణవేణి, వయో వృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యులు మేళం. దుర్గాప్రసాదు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ గ్రామ కమిటీల నియామకం



నరసాపురం, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం పసలదీవి గ్రామంలో జనసేన పార్టీ గ్రామస్థాయి కమిటీని నియమించారు. జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ సోమవారం ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన కమిటీని ప్రకటించారు. పసలదీవి గ్రామ జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడిగా లక్కు నరేష్, ఉపాధ్యక్షులుగా దొంగ ముత్యాలరావు, రంగిశెట్టి రాజు, గ్రామ యువత అధ్యక్షుడిగా కొండేటి కృష్ణ మరియు కార్యవర్గాన్ని బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రామ జనసేన నాయకులు ఎంపిక చేశారు. అనంతరం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ నేతలు వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, మేడిది బాబ్జి, వలవల నాని, కొల్లాటి గోపీకృష్ణ, ఆకుల వెంకటస్వామి, జక్కం బాబ్జి, కొట్టు రామాంజనేయులు, పులపర్తి రాంబాబు, పులపర్తి పుల్లారావు, మహిళ నేతలు పోలిశెట్టి నళిని, వలవల సావిత్రి, పిప్పళ్ళ సుప్రజ, మరియు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించి ఆక్వారంగాన్ని కాపాడండి



ఉండి, జులై 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వం పెంచిన విద్యుత్ విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించి ఆక్వా రైతులను ఆదుకోవాలని ఉండి మండల ఆక్వా రైతులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం తహసిల్దార్ ఎం. రవీంద్ర కుమారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆక్వా రైతులు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచడం వల్ల ఆక్వాసాగు కష్టతరంగా మారిపోయిందని విద్యుత్ ఛార్జీలను భరించే స్థితిలో ప్రస్తుతం సన్న, చిన్న కారు ఆక్వా రైతులు లేరని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యూనిట్టుకు 1. 90 పైసలు చెల్లిస్తే చాలని నాడు చెప్పి నేడు రకరకాల కారణాలు చెప్పి విపరీతంగా విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నారని వారు వాపోయారు. ముఖ్యమంత్రి ఆక్వా రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని 10 ఎకరాల లోపు రైతులకు విద్యుత్ ఛార్జీల భారంలేకుండా చేస్తానని ఇచ్చిన హామీ కూడా అమలు కావడంలేదని అన్నారు. అధికారులను అడిగితే తమకు ఎటువంటి సమాచారంలేదని అంటున్నారని ఒకవైపు సీడ్, ఫీడ్, రొయ్యల మందుల నాణ్యత మరియు ధరలతో సతమతమవుతున్న ఆక్వా రైతులను నెట్టిన ఇంత విపరీతంగా విద్యుత్ చార్జీలను వేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్వా సాగు చేయలేమని క్రాప్ హాలిడే దిశగా రైతులు ఆలోచించే పరిస్థితులు కనిపిస్తున్నాయని వారు వాపోయారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి చిన్న, సన్నకారు ఆక్వా రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు సూర్యనారాయణ రాజు, పూసపాటి ఆంజనేయరాజు, పూసపాటి వెంకటరాజు, చెన్నంశెట్టి హరి నాయుడు, యడవల్లి వెంకటేశ్వరరావు, తోటరాముడు, వెంకటేశ్వరరాజు, పాకలపాటి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లలో అందించిన అభివృద్ధి -సంక్షేమ పాలనతో సగర్వంగా ప్రజల ముందుకు వెళ్తున్నాం:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి:పట్టణంలో గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భా గంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల క రపత్రాలను ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రా వు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకులం -మతం- పార్టీ -రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద జేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డన్నారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచి తం గా ఇంటి స్థలం మంజూరు చేసి - ఇల్లు కట్టుకునే వి ధంగా ఆర్థిక చేయూత అందజేస్తూ ఊర్లోనే నిర్మిస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దన్నారు.నాడు- నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు - ప్రభుత్వ ఆసుపత్రుల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మో హ న్ రెడ్డి దన్నారుముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రభుత్వ పని తీరుపై హర్షం -సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కంచికచర్ల సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,ఎంపీపీ ,జడ్పిటిసి, ఎంపీడీవో ,ఎమ్మార్వో, మాజీ మా ర్కెట్ యార్డ్ చైర్మన్ , పలు గ్రామాల సర్పంచులు , పం చాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు , ఎంపీటీసీలు , వాలంటీర్లు -సచివాలయ సిబ్బంది ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## స్పందన కార్యక్రమంలో కమిషనర్ జయరామ్



నందిగామజూలై 25 ప్రజా పాలన ప్రతినిధి:సోమవా రం జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా సచివా లయం 3 లో పట్టణ కమిషనర్ జయరాం పాల్గొన్నా రు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అర్జీలను పరీక్షించి ఆ సమస్యలను పరి ష్కారం దిశగా అడుగులు వేశారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ సచివాలయానికి వచ్చేటువంటి ప్రజలను వారి సమస్యలను సిబ్బంది పరిష్కరించే వి ధంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్ర మంలో హాలో కౌన్సిలింగ్ యాకుబ్ అలీ సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గుడ్ గవర్నెన్స్ లో అగ్రపథాన ఆంధ్రప్రదేశ్: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పేదల జీవితాలు ఎంతగానో మెరుగుపడ్డాయని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సోమవారం 27 వ డివిజన్ 198 వ వార్డు సచివాలయం పరిధిలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొండాయిగుంట మల్లీశ్వరి బలరాం, పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దుర్గాపురం రజక వీధి, వినాయక టెంపుల్ వీధులలో విస్తృతంగా పర్యటించి ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. వార్డు సచివాలయ పరిధిలోని 1,224 గృహాలలో, 441 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు ని ఆ ప్రాంత ప్రజలు ఆప్యాయంగా పలకరించారు, కర్పూర హారతులు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియజేశారు. ప్రజల చల్లని దీవెనలతో సెంట్రల్ నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. వీరందరికీ నగర సమీపంలో ఇళ్ల పట్టాలు కేటాయించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థలాన్వేషణలో ఉన్నట్లు వెల్లడించారు. త్వరలో పట్టాల పంపిణీని పూర్తిచేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్(ఇంఛార్జి) అంబేద్కర్, ఆర్.ఐ.(రెవెన్యూ) ప్రసాద్, నాయకులు కురిటి శివ, బొప్పన గాంధీ, పిల్లుట్ల వంశీ, మందా రాము, శీలం భవానీ రెడ్డి, వి.బి.ఆచారి, షేక్ ఖాజా, దుర్గారావు, పసుపులేటి యేసు, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ కార్గో సర్వీసుల ప్రచార మాసోత్సవాలు



గుడివాడ, ప్రజా పాలన ప్రతినిధి జూలై 25: గుడివాడ ఆర్టీసీ డిపోలో మేనేజర్ రాజేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి నిర్వహించిన ప్రచార ర్యాలీలో మేనేజర్ రాజేష్ పాల్గొన్నారు. నేటి నుండి ఆగస్టు 24వ తేదీ వరకు గుడివాడ ఆర్టీసీ డిపో పరిధిలో కార్గో సర్వీస్ డోర్ డెలివరీ అవగాహన ప్రచార మాసోత్సవాలు జరుగుతాయని మేనేజర్ రాజేష్ తెలియజేశారు. ఈ నెల రోజులపాటు ఆర్టీసీ కార్గో సర్వీస్ ల విశిష్టతపై ప్రజానీకానికి అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా 84 ముఖ్య పట్టణాల్లో కార్గో డోర్ డెలివరీ సర్వీసులు అందుబాటులో తెచ్చామని, ఆర్టీసీ కార్గో సేవలను అవసరమైన ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ రాజేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్టీసీ డిపో సిఐ సత్యనారాయణ, ఉద్యోగుల యూనియన్ నాయకులు దారం ఏడుకొండలు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెరువులను తలపిస్తున్న రోడ్లు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వీరులపాడు జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి ఇటీవల ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని జుజ్జూరు తదితర గ్రామాల్లో ఆర్ అండ్ బి రోడ్లు పూర్తిగా ధ్వంస మై రోడ్ల నిండా వర్షపు నీరు ఆగి చెరువును తలపించే విధంగా ఉన్నాయి ఈ రోడ్ల దుస్థితిపైతంగిరాలసౌమ్య తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగాసౌమ్యమాట్లా డుతూతెలుగుదేశం పార్టీ బ్యానర్లు చింపడం, ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టటడం వీటిపై ఉన్న మీ పౌరుషా లు అభివృద్ధి చేయడంలో మాత్రం లేదన్నారు. మా పై ఆనాడు వైసీపీ రౌడీ మూకలతో బురద,పేడ చల్లించా రని మండిపడ్డారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానం గా ఉందన్నారుఇసుకను ఇష్టానుసారంగా రాత్రికి రా త్రి రాష్ట్రాలు దాటిస్తున్నారు వేల కోట్ల ప్రభుత్వ ఆదా యానికి గండి పెడుతున్నారు. కొండాపేట గ్రామములో గత పది రోజులుగా వందల లారీల ఇసుక తరలి వెళ్లి పోతుంటే అటు వైపుగా ఒక్క అధికారి కూడా చూసిన పాపాన పోలేదురాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజానీకాని కం త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## శ్రీరాంతాతయ్య అధ్వర్యంలో 20 వరోజు అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట జూలై 25 ప్రజా పాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలోనడుస్తున్న తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షలు నెట్టెం రఘురాం ఆశీస్సులతో సోమవారం పట్టణం చెరువు బజారుకు చెందిన మీసాల రాజా, రమాదేవి గొల్లపూడి మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు సతీమణి రాజ్యల క్ష్మి జన్మదినోత్సవం సందర్భంగాపట్టణంలో అన్న క్యాంటీన్లో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిం ది,అన్నదాన కార్యక్రమాన్ని మాజీ శాసన సభ్యులు శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ప్రారం భించడం జరిగింది. సుమారు 602 మందికి అన్న దా నం చేశారుఈ కార్యక్రమంలో నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, యల మంచిలి రాఘవ, బాలాజీ సింగ్, పేరం సైదేశ్వర రావు, ఇర్రి న రసింహారావు, కేళి నాగేశ్వరరావు, షేక్ అక్బర్, కర్ల జో జి, కొర్రకూటి సైదులు తెలుగుదేశం పార్టీ నా యకు లు తదితరులు పాల్గొన్నారు




# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 26, జులై 2022


## గ్రామీణ విద్య అంతరిస్తే చీకట్లు అలుముకున్నట్టే

ఈ సందర్భంగా గ్రామాల్లోని పాఠశాలలు రద్దు చేయడం విస్మరించాలి. ఉపాధ్యాయ నియామకాలను విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా పూర్తి చేయాలి. పాఠశాలలు విలీనం చేసిన దగ్గర ప్రత్యేకమైన ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రతి ఉదయం స్కూల్లో అసెంబ్లీ పూర్తవగానే పిల్లలకు పాలు, పౌష్టిక ఆహారాలు కల్పించాల్సి ఉంది. అలానే ప్రతి విద్యార్థికి ఇంట్లో చదువుకునే వసతి కల్పించాల్సి ఉంది. ఒకవేళ ప్రభుత్వం గ్రామ విద్యను రద్దు చేస్తే రాష్ట్రాలను చీకట్లోకి నెట్టినట్టే అవుతుంది. తప్పు చేయడం కాదు. తప్పును తెలుసుకోవడం, సరిదిద్దుకోవడమే ప్రజాస్వామిక లక్షణం. విద్య మహోజ్వలమైన జీవన స్రవంతి. విద్య ఒక సామాజిక విప్లవ జ్యోతి. విద్య మానవాభ్యుదయ విజయ మార్గం. విద్య నీతి, నిజాయితీ, వ్యక్తిత్వాలకు పెట్టని కోట. విద్యను విస్మరించిన ప్రభుత్వాలు కూలక తప్పవు. విద్యలో బోధన ముఖ్యమైనది. ఈనాడు ఉపరితలమైన బిల్డింగులు, బెంచీలు, బాత్రూంలు దృశ్యమానంగా ఉన్న పాఠశాలలో లైబ్రరీలు, అధ్యయన కేంద్రాలు, ల్యాబ్‌లు, బోధన సామర్థ్యం కలిగిన ఉపాధ్యాయులు కరువైపోయారు. అందుకే పదవ తరగతిలో కూడా ఒక పేరా రాయలేని పరిస్థితుల్లో పిల్లలున్నారు. కొత్త కళను పెంపొందించుకోగలగాలి. ఒక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించగలగాలి. బహు భాషలు నేర్వగలిగిన సామర్థ్యం కలిగి వుండాలి. ప్రభుత్వ బడులలో ఉదయాన్నే అసెంబ్లీ జరిగే సమయాల్లో పది మంది కళ్లు తిరిగి పడిపోతున్నారు. వారికి పాలు ఇవ్వలేకపోతున్నారు. రాగి బిస్కెట్లు ఇవ్వలేకపోతున్నారు. జీడిపప్పు ఇవ్వలేకపోతున్నారు. బాదం పప్పు పెట్టలేకపోతున్నారు. లక్షల కోట్ల బడ్జెట్ ఉంచుకొని చిన్న పిల్లలకు పాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయంటే భావదారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నాయనే అర్థం. ముఖ్యంగా పదవ తరగతి పాసైన తర్వాత ఇంటర్మీడియట్‌లో చేర్చడానికి సరైన యంత్రాంగం లేక, దూరాభారాలకు ఆడపిల్లలను పంపలేక ఎంతో మంది డ్రాపౌట్ అవుతున్నారు. దీంతో వారికి బాల్య వివాహాలు జరుగుతున్నాయి. అటు శ్రమకు పనికి రాక అరకొర చదువులతో అత్తమామల వేధింపులతో కుటుంబాల్లో కునారిల్లుతున్నారు. కొద్దిగా స్తోమతుగలిగిన వాళ్లు పదవ తరగతి అయిపోయాక మగపిల్లలను మాత్రమే కార్పొరేట్ సంస్థలలో చదివిస్తున్నారు. ఆడపిల్లలను చదివించటంలేదు. నిజానికి ధారణ శక్తుల అధ్యయనంలోను, ఆడపిల్లలే ముందున్నారు. కానీ వారికి కుటుంబంలో, సమాజంలో, పాఠశాలలో ద్వితీయ స్థానమే ఉంది. పదవ తరగతి లోపే 8 తరగతిలోను, 9వ తరగతిలోను డ్రాపౌట్ అవుతున్న ఆడపిల్లలకు ప్రత్యేక విద్య సదుపాయం రూపొందించటం లేదు. ఇకపోతే ఇంగ్లీష్ విద్య పేరుతో రాష్ట్రంలో 86 వేల స్కూళ్లను రద్దు చేశారు. ఒక గ్రామం నుంచి చిన్న పిల్లలు 2, 3 కిలో మీటర్లు నడిచి వెళ్ళి చదవగలరా? వారికి మీరేమైనా ప్రత్యేక బస్సులు వేశారా? వారి ఇంటి దగ్గరి నుండి పిల్లలను తీసుకెళ్లటానికి విద్యా వాలంటీర్లను ఏమైనా నియమించారా? ఎటువంటి సదుపాయాలు లేకుండా ఇలా గ్రామాల్లోని స్కూళ్లను రద్దు చేయడంలోని ఆంతర్యం ఏమిటి ? దళిత బడుగు మైనార్టీల విద్యార్థులు ప్రాథమిక దశ లోనే డ్రాపౌట్ అయ్యే ప్రమాదం ముంచుకొచ్చింది. గ్రామాల్లో స్కూల్ ఉంటే ఆ గ్రామానికి విలువ. పిల్లలు మంచి డ్రెస్సులో వెళ్లడం, మంచి పుస్తకాలు చదవడం, ప్లే గ్రౌండ్‌లో ఆటలు ఆడటం ... విద్యా వాతావరణం గ్రామాల్లో ఏర్పడుతుంది. ఇప్పుడు మీరు ఎత్తివేసిన పాఠశాలల్లో పేకాటలు, అసాంఘిక కార్యక్రమాలు మొదలవుతాయి. మీరు ప్రైవేట్ సూళ్లకు విద్యార్థులను తీసుకెళ్ళడానికి బస్సులున్న విషయం తెలుసు. లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వాలు విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయలేవా ? పేరుకు జాతీయవాదం చెప్తారు. చాలా స్కూళ్ళలో హిందీ మాస్టార్లు లేరు. తెలుగు జాతి ముద్దుబిడ్డలం అంటారు. ఎన్నో స్కూళ్ళలో తెలుగు పండిట్‌లు లేరు. ప్రధానమంత్రి గానీ, ముఖ్యమంత్రులకు గానీ చేతిలో పుస్తకం ఉండదు. వీరు లైబ్రరీలు సందర్శించరు. కొత్త లైబ్రరీలు కట్టరు. ఎక్కడా సైన్స్ ల్యాబ్‌లు కట్టలేదు. యూనివర్సిటిల్లోనే సైన్స్ ల్యాబ్‌లు లేవు. వీరు ద్విభాషలను క్షుణ్ణంగా మాట్లాడలేరు. విద్యా గమనాన్ని మీరు గుంతల రోడ్డులో నడపగలరా! విద్యా వ్యాపారులను మరో పక్క ప్రోత్సహిస్తున్నారు. కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారు. కార్పొరేట్ వ్యవస్థ విస్తృతమై విద్యను కొని అమ్మే ఒక దుర్వ్యాపారం నడుపుతున్నారు. తండ్రులు ఎక్కువ మంది తాగుతున్నారు. తల్లులు సీరియల్స్ చూస్తున్నారు. ఇళ్ళల్లో చదువుకునే పరిస్థితులు కనుమరుగవుతున్నాయి. పిన్న వయసు నుండే విద్యార్థులు వాట్సాప్ దృశ్యాలకు అలవాటు పడుతున్నారు. ఒకరిని చూసి ఒకరు సిగరెట్లు తాగుతున్నారు. 10వ తరగతి లోపే మద్యానికి అలవాటుపడుతున్నారు. పిల్లల్ని చూసి తల్లిదండ్రులు వ్యధ చెందే పరిస్థితులొచ్చాయి. దేశంలో విద్యా దానం పెరగడం లేదు. తిరుపతి వెంకటేశ్వర స్వామికి, విజయవాడ కనకదుర్గకు, అన్నవరం సత్యనారాయణ స్వామికి, యాదాద్రి స్వాములకు ముడుపులు రూ. కోట్లల్లో ముడుతున్నాయి. దేశ వ్యాప్తంగా రామాలయాలు, శివాలయాలు అంజనేయ స్వామి గుళ్ళు, చర్చీలు, మసీదులు, విపరీతంగా నిర్మించబడుతున్నాయి. ఇతర దేశాల్లో దేవుళ్ళను సందర్శించడానికి వెళ్ళే వాళ్ళకు ప్రభుత్వాలే సదుపాయాలు కల్పిస్తున్నాయి. ఈ రోజు తుఫాన్లలో గోదావరి పరివాహక ప్రాంతం పొడవునా కొన్ని వందల బడులు మునిగిపోయాయి వాటి మరమ్మతులకు ప్రత్యేక నిధులు విడుదల చేయడం లేదు. ఆ గోడలన్నీ నానిపోయి ఉన్నాయి. రేపు బడులు తెరిచాక పిల్లల మీద ఇటుకలు పడే అవకాశం ఉంది. అన్ని పాఠశాలల్లో పెను పాములు చుట్టుకుపోయి ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో పాఠశాలల్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. దేశంలో విద్యా వ్యవస్థ సన్నగిల్లడానికి కారణం విద్యకు సంబంధించిన ఎన్విరాన్‌మెంట్ రూపొందించకపోవడమే. విద్యకు పునాది పరిసరాలు. ఇళ్ళల్లో తాగుబోతు తండ్రులు తల్లిని దుర్భాషలాడుతున్నప్పుడు ఆ పిల్లల మనసు గాయపడుతుంది. విద్య మీద ఏకాగ్రతను చూపలేరు. కొన్నిసార్లు ఆకలితోనే పాఠశాలకు వెళతారు. ఆకలి వేస్తుండగా వాళ్లకు అక్షరం ఎక్కదు. ఉదయాన్నే కడుపు నింపాల్సిన బాధ్యత మనకు ఉంది. కనీసం పాలైనా తాగకుండా పరగడుపున పాఠం వినలేరు. ఆకలి కడుపును మెలిపెడుతుంది. అపస్మారక స్థితికి తెస్తుంది. రెండు రాష్ట్రాల్లోని విద్యార్థులు ప్రేయర్ సాంగ్, జాతీయ గీతాలాపన సమయంలోనే స్పృహ కోల్పోతున్నారంటే అది ఎంత కరుణార్ద్ర విషయమో పాలకులు అర్థం చేసుకోలేకపోతున్నారు. విద్యార్థికి శారీరక శక్తి, మానసిక శక్తి, పర్యావరణ స్వచ్ఛత చాలా అవసరం. ప్రతి ప్రభుత్వం ఇళ్ళు కడుతూనే ఉంది. 40 శాతం మందికి ఇళ్ళు లేవు. మధ్యాహ్న భోజనంలో ఇస్తానన్న సోనా మసూరి తెల్ల బియ్యం ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. మంచి బియ్యం ఇవ్వకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని నిరాకరిస్తున్నారు. కోడిగుడ్ల విషయంలోనూ సరైన శ్రద్ధ లేదు. అవి ఇస్తున్నాం, ఇవి ఇస్తున్నాం అని ప్రకటనలకు పెట్టే ఖర్చుతో ఇంకా మెరుగైన సేవలు ఎన్నో అందించవచ్చు. ప్రభుత్వాల్లో ప్రచారార్భాటం బాగా పెరిగింది. దీని వల్ల పాలకుల వ్యక్తిత్వం వికసించదు.

# పార్లమెంట్ పనితీరు ఇలాగేనా?



భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను జరుపుకొంటున్నాం. మరోవైపు పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. మన పార్లమెంట్ పనితీరు ఎంత సమర్థంగా ఉంటోందని ప్రశ్నించుకోవడానికి ఇంతకంటే సముచిత సందర్భం మరొకటి దొరకదు. 1950లు, 60లలో అంటే స్వాతంత్ర్యానంతర కాలపు లోక్‌సభలు దాదాపుగా సగటున నాలుగు వేల గంటలు పనిచేశాయి. కానీ అయిదేళ్ల పాటు పూర్తికాలం పనిచేసిన 16వ లోక్‌సభ కేవలం 1,615 గంటలపాటు మాత్రమే పనిచేసింది. అలాగే, లోక్‌సభ ముఖ్యమైన విధులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. వీటిలో ఒకటి %--% చట్టాలను ఆమోదించడం. వీటికి సంబంధించి తగినంత చర్చ జరగడం లేదు. తొలి రెండు లోక్‌సభా కాలాల్లో 71 శాతం, 60 శాతం బిల్లులను కమిటీల పరిశీలనకు పంపేవారు. కానీ ఇప్పుడు మాత్రం 25 శాతం బిల్లులను మాత్రమే కమిటీల పరిశీలనకు పంపుతున్నారు. అంటే శాసనం అవసరమైనంత మేరకు తనిఖీకి గురవుతోందా అనేది ప్రశ్న. ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. అదే సమయంలో మనం ఇప్పుడు 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనున్నాం. ఈ సందర్భంగా పార్లమెంట్ పనితీరు ఎంత సమ ర్థంగా ఉంటున్నదని ప్రశ్నించడం ఎంతో సముచితంగా ఉంటుంది. మనం పెట్టుకున్న అంచనాలను భారత పార్లమెంట్ నెరవేరుస్తోందా లేక మనల్ని నిరాశపరుస్తోందా? దీనికి సంబంధించి ఢిల్లీకి చెందిన స్వచ్ఛంద సంస్థ 'పీఆర్ఎస్'(పాలసీ రీసెర్చ్ స్టడీస్) లెజిస్లేటివ్ రీసెర్చ్ నుంచి సేకరించిన గణాంకాలు ఆందోళన కలిగించే ప్రశ్నలను లేవ నెత్తడమే కాదు... మనకు కలవరం కలిగించే నిర్ధారణలను కూడా ఇస్తున్నాయి.

తగ్గిన పనిగంటలు

ముందుగా మనం లోక్‌సభతో ప్రారంభిద్దాము. అయిదేళ్లపాటు పూర్తి కాలం పనిచేసిన 16వ లోక్‌సభ 1,615 గంటలపాటు పనిచేసింది. అంతకుముందు పూర్తికాలం పనిచేసిన లోక్‌సభలతో పోలిస్తే 16వ లోక్ సభ 40 శాతం తక్కువగా పనిచేసింది. 1950లు, 1960ల నాటి లోక్‌సభలు దాదాపుగా సగటున 4,000 గంటలపాటు పనిచేస్తూ వచ్చాయి. కానీ ప్రస్తుతం లోక్‌సభ పనిచేసే సమయం బాగా తగ్గి పోతోందని అర్థమవుతుంది. లోక్‌సభ ముఖ్యమైన విధులు రెండూ ఇప్పుడు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. వీటిలో మొదటిది, చట్టాలను ఆమోదించడం. 15వ లోక్‌సభలో 26 శాతం బిల్లులు 30 నిమిషాలలోపే ఆమోదం పొందేవి. అదే 16వ లోక్‌సభలో 6 శాతం బిల్లులు 30 నిమిషాల లోపు ఆమోదం పొందగలిగాయి. ఇక దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక తొలి రెండు లోక్‌సభా కాలాల్లో 71 శాతం, 60 శాతం బిల్లులను కమిటీల పరిశీలనకు పంపేవారు. కానీ ఇప్పుడు మాత్రం 25 శాతం బిల్లులు మాత్రమే కమిటీల పరిశీలనకు పంపు తున్నారు. అంటే శాసనం అవసరమైనంత మేరకు తనిఖీకి గురవు తోందా అనేది ప్రశ్న.

తగ్గిన ప్రశ్నలు

ఇక లోక్‌సభ రెండో ముఖ్యమైన విధి ఏమిటంటే, ప్రభుత్వాన్ని జవాబుదారీతనంలో ఉంచటమే. కానీ గత నాలుగు లోక్‌సభల్లో ప్రశ్నోత్తరాల సమయం దానికి కేటాయించిన సమయంలో 59 శాతం వరకు మాత్రమే పనిచేసింది. ఇక రాజ్యసభలో అది 41 శాతానికి పడిపోయింది. సభలో నిత్యం కలిగే అంతరాయాలు ప్రశ్నించే అవకాశాన్ని హరించి వేస్తున్నాయి. నిస్సందేహంగా ఎంపీల ప్రవర్తనను దీనికి కొంతవరకు నిందించాల్సి ఉంటుంది. కానీ, సభను క్రమ శిక్షణలో పెట్టడంలో స్పీకర్ పక్షపాతపూరిత వైఫల్యమే దీనికి ప్రధాన కారణం అని చెప్పాలి. ఇక రాష్ట్రాల శాసనసభల్లో పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. గత సంవత్సరం శాసనసభలు సగటున 21 రోజులు మాత్రమే పనిచేశాయి. 2020లో రాష్ట్రాల శాసనసభల్లో ఆమోదం పొందిన బిల్లుల్లో సగం పైగా వాటిని ప్రవేశపెట్టిన రోజే ఆమోదం పొందాయి.

స్వేచ్ఛ లేదు!

ఇక ప్రత్యేకించి ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, పార్లమెంట్ సభ్యులు ఇప్పుడు ఊపిరాడని స్థితిలో ఉండటమే! దీనికి ఫిరా యింపుల చట్టమే కారణమని నేరుగా ఆరోపించవచ్చు. తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించే హక్కు ఉన్న ప్రజాప్రతినిధులు వీరు అని అందరూ చెప్పుకుంటుంటారు. కానీ తమ పార్టీ నాయకత్వానికి వారు బానిసలుగా మారిపోయారు. ఎందుకంటే తమ పార్టీ జారీచేసే విప్‌కి భిన్నంగా ఎంపీలు ఓటు వేయడాన్ని ఈ ఫిరాయింపుల చట్టం నిరోధిస్తోంది. ఫిరాయింపుల చట్టం పార్లమెంట్, రాష్ట్రాల శాసన సభల స్వభావాన్ని ప్రాథమికంగా మార్చివేసిందని పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సంస్థకు చెందిన చక్షు రాయ్ చెబుతున్నారు. ఎంపీలకు వారి స్వాతంత్ర్యాన్ని వారికి ఇవ్వడానికి, ఫిరాయింపుల వ్యతిరేక చట్టాన్ని ఫైనాన్స్ బిల్లులకూ, అవిశ్వాస తీర్మానం సమయంలో ఓట్లకూ మాత్రమే పరిమితం చేయాల్సిన అవసర ముంది. ఇతర అంశాలపై వారి పార్టీ నాయకత్వంతో విభేదించేం దుకు వారిని స్వేచ్ఛగా వదిలిపెట్టాలి.

అభిప్రాయ మార్పిడి జరగాలి

ఇక రాజ్యసభలో పరిస్థితి మరింత ఘోరంగా ఉంటోంది. రాజ్యాంగపరంగా రాజ్యసభ అంటే ఒక సవరించే ఛాంబర్ అని అర్థం. లోక్‌సభ ఆమోదించిన శాసనం ఇక్కడ పునరాలోచనకు గురి కావచ్చు. అలాగే రాష్ట్రాల ఆందోళనలను వ్యక్తీకరించే చాంబర్‌గా కూడా ఇది వ్యవహరిస్తుంది. 2003లో బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఫిరాయింపు వ్యతిరేక చట్టం, పార్లమెంట్ మొట్టమొదటి విధిని ఛిన్నాభిన్నం చేసివదేసింది. ఇది రాష్ట్రాలకూ, రాజ్యసభ అభ్యర్థులకూ మధ్య లింకును బద్దలు చేసేసింది. అంటే రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని తీవ్రంగా బలహీనపర్చింది. అంటే రాజ్యసభ తన ఉనికికి సంబంధించిన హేతువును కూడా కోల్పోయినట్లేనా? స్వాతంత్ర్యానంతరం భారత పార్లమెంట్ అభివృద్ధి చెందిన తీరును మీరు గమనించినప్పుడు, ఎంపీలను పణంగా పెట్టి పార్టీ నాయకత్వాలు బలం పుంజుకున్నాయి. శాసన సభ్యులను పణంగా పెట్టి రాజకీయ పార్టీలు బలపడుతూ వచ్చాయని అర్థమవుతుంది. కాబట్టి బ్రిటన్ హౌస్ ఆఫ్ కామన్స్ నుంచి మనం రెండు సంప్రదాయాలు తీసుకోవాలి. ప్రస్తుత దుష్ఫలితాలను నివారించడానికి అవి మనకు సహాయం చేయవచ్చు. ప్రధానమంత్రి ప్రతివారం ప్రశ్నోత్తరాల సమయంలో నేరుగా పాల్గొనే చరిత్ర బ్రిటన్‌కు ఉంది. దీనిలో ప్రధాన మంత్రికీ, ప్రతిపక్ష నాయకుడికీ మధ్య ప్రత్యక్ష అభిప్రాయాల మార్పిడి ఉంటుంది. ఇది భూమ్మీద అతి శక్తిమంతమైన రాజ్యాన్ని ప్రశ్నించే అవకాశం ప్రతిపక్షానికి అందిస్తుంది. భారత్‌లో మనకు కూడా సరిగ్గా అలాంటి అవకాశం ఉండాల్సిన అవసరం ఉంది.

మెరుగుపడాలి!

మరో సంప్రదాయం స్పీకర్‌కి సంబంధించింది. బ్రిటన్‌లో ఒకసారి ఎన్నికయ్యాక స్పీకర్ తన పార్టీ నుంచి రాజీనామా చేస్తారు. సిట్టింగ్ స్పీకర్ రీ%--%ఎలక్షన్‌కు నిలబడినట్లయితే ఎవరూ ఆయనపై పోటీ చేయరు. దీనివల్ల స్పీకర్‌కూ, తన పార్టీకీ మధ్య లింకు తెగిపోతుంది. అంటే తాను పక్షపాత రహితంగా కచ్చితంగా ఉండే అవకాశం ఉంటుంది. మనం చేపట్టాల్సిన మరొక మంచి సంప్రదాయం ఇది. అంతిమంగా, పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సంస్థ నిజంగా సమా ధానం చెప్పలేని ప్రశ్న ఒకటి ఉంది. అదేమిటంటే, గత 75 సంవ త్సరాల్లో మన ఎంపీల నాణ్యత, ప్రతిభ, సామర్థ్యం మెరుగు పడ్డాయా? ఏడు దశాబ్దాల క్రితం నాటి కంటే మెరుగైన, ప్రతిభా వంతులైన పార్లమెంట్ ఎంపీలు మనకు ఇప్పుడు ఉన్నారా? 1947 నుంచి సమయం, చర్చ, భద్రత విషయంలో పార్లమెంట్ పనితీరు క్షీణించి పోయిందా అంటే... ఈ ప్రశ్నకు సమాధానం అవును అని రాకుండాపోయే అవకాశం తక్కువ.

# ధరల పెరుగుదల, జిఎస్‌టి పెంపు : ప్రజలపై క్రూరమైన దాడి

ఈ ప్రభుత్వమే 2019లో కార్పొరేట్ పన్నులు తగ్గించింది. దాంతో రూ. 1.45 లక్షల కోట్ల ఆదాయం నష్టపోయింది. కార్పొరేట్లకు వరుసగా రుణాల రద్దులను ప్రకటించింది. సంపన్నులు బ్యాంకులకు బకాయిపడి కట్టనటువంటి రుణాల మొత్తం రూ. 2.4 లక్షల కోట్లుగా వుంది. ఇటువంటి రాయితీలు, బెయిలవుట్ల వల్ల నష్టపోయిన ఆదాయాన్ని భర్తీ చేసుకోవడానికి, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు, ఆహార పదార్థాలపై, ప్రజలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై జిఎస్‌టి రేట్లు పెంచడం వంటి పరోక్ష పన్నులతో క్రూరమైన దాడి జరుపుతోంది. వాణిజ్య, కరంట్ అకౌంట్ లోట్లు పెరిగిపోతున్న నేపథ్యంలో మొదటిసారిగా డాలరుతో రూపాయి మారకం 80 దాటింది. రూపాయి విలువ నిరంతరం క్షీణిస్తూ వుండడం ద్రవ్యోల్బణ ఒత్తిళ్ళు పెరగడానికి దారితీస్తోంది. దీనికి తోడు ఇప్పటికే వున్న ద్రవ్యోల్బణం, అధిక నిరుద్యోగం ఇవన్నీ చూస్తుంటే, మోడీ ప్రభుత్వం బడా వ్యాపారవేత్తలకు అనుకూలంగా వుండే విధానాలను అనుసరించడం వల్ల ఆర్థిక వ్యవస్థ ఎలా పక్కదారులు పడుతోందో తెలియచేస్తోంది. టోకు, రిటైల్ ద్రవ్యోల్బణ రేట్లు వరుసగా 15 శాతం, 7 శాతంగా కొనసాగుతునే వున్నాయి. ఫలితంగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. వీటికి అదనంగా, పెరుగుతూ పోతున్న ఇంధన ధరల భారం ప్రజలపై పడుతూనే వుంది. వంట గ్యాస్ సిలిండర్ల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. గత మూడేళ్ళుగా రూపాయి విలువ క్షీణిస్తూనే వస్తోంది. ఇందుకు అనేక కారణాలు వున్నాయి. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ల(చెల్లింపుల సమతూకం)కి సంబంధించి వాణిజ్య, కరంట్ అకౌంట్ లోటు పెరిగిపోవడం వీటిలో ముఖ్యమైన కారణంగా వుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచినప్పటి నుండి విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు నిష్క్రమించడం ప్రస్తుతం రూపాయి విలువ తగ్గడానికి ప్రధాన కారణంగా వుంది. ఉదాహరణకు, ఈ ఏడాది ఇప్పటి వరకు ఈక్విటీలను విక్రయించడం ద్వారా 3 వేల కోట్ల డాలర్లను విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తీసేసుకున్నారు. పెద్ద మొత్తంలో విదేశీ మారక నిల్వలు వున్నందున బహిరంగ మార్కెట్‌లో జోక్యం చేసుకోవడం ద్వారా భారత రిజర్వ్ బ్యాంక్ రూపాయి క్షీణతను అడ్డుకోవచ్చు. కానీ అలా చేయకుండా, ఏవో కొన్ని సందర్భాల్లో మినహాయించి చాలాసార్లు...భారత ఎగుమతుల పోటీని పెంచేందుకు, వాణిజ్య లోటును తగ్గించేందుకుగానూ ...రూపాయిల్లో దిగుమతులు మరింత వ్యయ భరితమయ్యేలా చేసేందుకు రూపాయి విలువ క్షీణించడానికి ఆర్‌బిఐ అనుమతించిందని అర్థమవుతోంది. కానీ, రూపాయి విలువ క్షీణించడమనేది ప్రధానంగా పెట్టుబడులు తరలిపోవడం, అలాగే విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు వెళ్ళిపోవడం వల్ల జరిగింది. అందువల్ల రూపాయి విలువ తగ్గడం వాణిజ్య లోటు తగ్గడానికి దారి తీయదు. రూపాయి విలువ క్షీణత ప్రభావం దేశవ్యాప్తంగా పడనుంది. ఎందుకంటే, దీనివల్ల దిగుమతుల వ్యయం పెరిగిపోనుంది. దిగుమతి చేసుకునే ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులపై అధిక మొత్తంలో సబ్సిడీల కారణంగా సబ్సిడీల భారం పెరిగిపోనుంది. అందువల్ల సబ్సిడీలను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. సాధారణ ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదలకు ఇది కూడా తోడైంది. అధిక ధరల కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో వివిధ వస్తువులపై జిఎస్‌టి రేట్ల పెంపు భారాన్ని ప్రభుత్వం మోపింది. మొదటిసారిగా, ముందుగానే ప్యాక్ చేసి పెట్టే తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, పెరుగు, పన్నీర్, మాంసం, చేపలు వంటి కొన్ని ఆహార ఉత్పత్తులపై 5 శాతం పన్ను విధించింది. శవ దహన చార్జీలు, ఆస్పత్రి పడకలు, చెక్కుల ద్వారా చెల్లింపులతో సహా ఇతర సర్వీసులపై కూడా జిఎస్‌టి రేట్లు పెరిగాయి. పన్నులు వేసి ఆహార పదార్థాల ధరలు పెంచడం ద్వారా ప్రజలపై ఇలాంటి భారాలు మోపడం గురించి నిర్లక్ష్యపూరితమైన ప్రభుత్వమే పరిశీలిస్తుంది. జిఎస్‌టి కౌన్సిల్ ఆమోదించిన కొత్త జిఎస్‌టి ప్రతిపాదనలు ఏకాభిప్రాయంతో తీసుకున్నవని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఏ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రతినిధీ ఈ ప్రతిపాదనలను వ్యతిరేకించలేదన్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. జిఎస్‌టి రేట్ల సవరణ అమలుపై వేసిన మంత్రుల బృందం (జిఓఎం)లో కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ సభ్యుడిగా వున్నారు. ఈ ప్రతిపాదనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, గతేడాది నవంబరు 29నే ఆయన ఒక లేఖ రాశారు. సామాన్యుడిపై భారం మోపకుండా జిఎస్‌టి వ్యవస్థ ద్వారా ఆదాయాలను పెంచుకోవడమెలా అనే అంశంపై మరింత సవివరమైన అధ్యయనం జరపాలని కోరారు. కేరళ ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, జూన్ 17న జరిగిన చివరి మంత్రుల బృందం సమావేశానికి ఈ లేఖను మళ్ళీ పంపారు. చండీగఢ్‌లో జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో మొత్తంగా అన్ని ఆహార పదార్థాలపై జిఎస్‌టి రేట్లు పెంచాలన్న నిర్ణయం చూస్తే, కౌన్సిల్‌లో నిర్ణాయక క్రమం ఎంత అపారదర్శకంగా వుందో స్పష్టమవుతోంది. కుటుంబశ్రీ వంటి సంస్థలు లేదా చిన్న దుకాణాల్లో ఒకటి లేదా రెండు కిలోలు ప్యాకెట్లలో విక్రయించే ఆహార పదార్థాలపై ఎలాంటి పన్ను విధించరాదని కేరళ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. ఆహార పదార్థాలపై పన్ను విధించరాదని, గృహ వినియోగదారీ వస్తువులపై తక్కువ జిఎస్‌టి విధించాలనేటువంటి సరైన వైఖరిని... గత ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ హయాంలో కేరళ ఆర్థిక మంత్రిగా థామస్ ఐజాక్ వున్నప్పటి నుండి కేరళ ప్రభుత్వం తీసుకుంటూ వస్తోంది. వీటిపై పన్ను విధించడానికి బదులుగా ముందుగా విధించిన 28 శాతం స్లాబ్‌ను పునరుద్ధరించడం ద్వారా విలాసవంతమైన వస్తువులపై పన్ను రేటును పెంచాలని సూచించింది. అయితే, సంపన్నులపై, విలాసవంతమైన వినియోగంపై పన్నులు వేయాలని మోడీ ప్రభుత్వం భావించడం లేదు. ఈ ప్రభుత్వమే 2019లో కార్పొరేట్ పన్నులు తగ్గించింది. దాంతో రూ. 1.45 లక్షల కోట్ల ఆదాయం నష్టపోయింది. కార్పొరేట్లకు వరుసగా రుణాల రద్దులను ప్రకటించింది.

## జాతీయ రహదారిపై అగ్నిప్రమాదం



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి జులై 25: పామర్రు మండలం కనుమూరు వద్ద జాతీయ రహదారిపై వెళ్తున్న లారీలో చెలరేగిన మంటలు.పెద్ద ఎత్తున లారీలో మంటలు రావడంతో ఆందోళనకు గురైన వాహనదారులు.మంటలను చూసి అప్రమత్తమై లారీ దిగిన డ్రైవర్, క్లీనర్.సమాచారం అందుకోని మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది.బ్లీచింగ్ లోడుతో కర్నూల్ నుండి కైకలూరు వెళ్తున్న లారీ.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న సి ఐ కనకారావు



నందిగామజులై25ప్రజాపాలన ప్రతినిధి:గత కొన్ని రో జులుగా కురుస్తున్న వర్షం కారణంగా జాతీయ ర హ దారి బైపాస్ రోడ్ పై గుంతలు ఏర్పడ్డాయిఅంబారు పేట వై జంక్షన్ బైపాన్ రోడ్డుపైఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగర్తలు చేపట్టారు.వాహనదా రులు సీఐ కనకాల దృష్టికి తీసుకురాగావెంటనే స్పం దించిన సీఐ కనకరావు రోడ్డుపై గుంతలు ఉండటంవ ల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కూలీలను మాట్లాడి ట్రాక్టర్ ద్వారా కంకరు తెప్పించి సిఐ దగ్గర ఉండి గుంతలను బూడిపించారువాహనదారులు సమస్యలు వెంటనే సీఐ దృష్టికి తీసుకెళ్లగానే స్పం దించినందుకు సీఐ కనక రావుకు కృతజ్ఞతలు తెలిపారువాహనదారులు మద్యం సేవించి అధిక వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని ఏ దైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబ సభ్యులు చాల నష్టపోతారని కావున తగు జాగ్రత్తలు పాటించాలని వాహనదారులకు తగు సూచనలు సీఐ చేశారు

## గత నాలుగు సంవత్సరాల నుంచి విద్యార్థులకు పుస్తకాలు పలకలు పెన్సిల్స్ పెన్స్ బహుకరణ



కారంపూడి...జులై25..ప్రజాపాలన.. ప్రతినిధి :మండలంలోని పెద్ద కొదమగుండ్ల గ్రామంలో పూర్వ విద్యార్థి నరసింహారావు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత నాలుగు సంవత్సరాల నుంచి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పలకలు పెన్సిల్స్ పెన్స్ విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ బండ్ల అప్పారావు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు వారి మాట్లాడుతూ గుబిలి ప్రసాద్ రావు వారి కుమారుడు మండల పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి నరసింహారావు ప్రతి సంవత్సరం విద్యార్థులకు సహాయ సహకారం చేయడం వల్ల పేదవారికి సహాయపడుతున్నట్లు వారు అన్నారు వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయుడు బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు వస్త్ర దానం చేసిన ధర్మదాత గుణ్ణం రాంబాబు




ఆలమూరు( ప్రజాపాలన ప్రతినిధి ):కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలో ఖరీఫ్ సీజన్లో వరి నాట్లు వేసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన వలస కూలీలల మహిళలకు గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు చీరలను (నూతన వస్త్రాలు) సోమవారం గుమ్మిలేరు పంచాయతీ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. వలస కూలీలుగా వచ్చిన మహిళలకు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పంపిణీ చేయడం జరిగిందని గుణ్ణం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అమ్మాయిజీ, డిజిటల్ అసిస్టెంట్ పల్లంరాజు పలువురు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలకు కంప్యూటర్లు అందజేసిన ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి




కారంపూడి..జులై25... ప్రజాపాలన.. ప్రతినిధి... మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలకు మంజూరైన కంప్యూటర్లను సోమవారం ఎంపీపీ మేకల శారద శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఎంపీఈఓ లకు అందజేశారు. వ్యవసాయ సంబంధిత ప్రతి ప్రభుత్వ పథకాన్ని రైతులకు అందించవలసిన బాధ్యత మీ పైన ఉందని ఎంపీపీ అన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి యలమందారెడ్డి మాట్లాడుతూ జూలై 30 లోపు పీఎం కిసాన్ కు అర్హత కలిగిన ప్రతి రైతుకు ఈ కె వై సి చేయవలసిందిగా ఆయన సూచించారు. లేనిపక్షంలో పీఎం కిసాన్ కింద నగదు జమ కాదని తెలియజేశారు. ఈ విషయాన్ని రైతులకు తెలియజేసి అందుబాటులో ఉన్న రైతులకు ఈ కేవైసీ చేయవలసిందిగా తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆర్బికే పరిధిలో 300 వరకు కౌలు రైతు లను గుర్తించి వారికి కౌలు కార్డులను అదేవిధంగా చూడాల్సి ఉందని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## స్పందన అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్య తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ కె విజయ కృష్ణన్. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి:స్పందన కార్యక్రమం లో స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధిత ప్రజల తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు ద్వారా కలెక్టర్ ను ఎస్పీ ను వేడుకున్నారు తమ పరిధిలోని వాటిని కలెక్టర్ తక్షణం పరిష్కరించగా కొన్నిటిని పరిశీలించి మరికొన్నిటిని విచారణకు ఆమె ఆదేశించారుసచివాలయాల ద్వారా పురపాలక సంఘాలకు 12 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు పోలీస్ శాఖకు నాలుగు పౌరసరఫల శాఖకు మూడు అర్జీలు వివిధ శాఖలలోనూ పునరావతం కాకుండా వాటిపై చర్య తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలను జారీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ.అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టలన్నారు మండల స్థాయి జిల్లా స్థాయి అధికారులు సమీక్షలు నిర్వహించారు ఆగస్టు 15వ తేదీన స్వతంత్ర దినోత్సవాన్ని నూతన జిల్లాలో తొలిసారిగా నిర్వహించే వేడుకలను చారిత్రక ఘట్టంగా నిలిచిపోయేలా ఉండాలని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగర వెయ్యాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ...ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు, జిల్లా ఆర్డిఓ పెద్దిరోజా. సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# స్పందనకు ఎనిమిది అర్జీలు




పొన్నూరు జూలై25( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 8 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. సర్వే ఒకటి, అడంగల్ ఒకటి, రెండు పొజిషన్ సర్టిఫికెట్లు, ఒకటి డిజిటల్ సైన్, ఒకటి ననొషనల్ ఖాతా, ఒకటి 22%ఖ%, ఒకటి రేషన్ కార్డు మొత్తం 8 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తులను. వచ్చిన దరఖాస్తులను జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరచి స్థానికంగానే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఇన్చార్జి ఎండిఓ శివ సుబ్రహ్మణ్యం తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం.. మట్టి కవచం తొలగించిన మైనింగ్ మాఫియా




రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలంలోని బీరవల్లిపయ గ్రామ శివారులో గత కొన్ని రోజులుగా వ్యవసాయ భూములలో మట్టి అక్రమార్కులు యదేచ్చగా మట్టిని తోడేళ్ళల తోడేస్తునారు. అదే భూములలో ఉన్న కరెంట్ స్తంభం ఒక పక్క కావచం లాంటి మట్టిని తొలగిచటంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకి , వీస్తున ఈదురు గాలులాకి స్తంబాలు పనులలో నిమగ్నమైన ఎవరి మీద ఏ స్తంభం పడి ఎవరు మృత్యువాతకు గురి కావాల్సి వస్తుదో అన్ని రైతులు, కూలీలు , భయభ్రాంతులకు గురై ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని రైతులు కూలీలు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# పొన్నూరులో కోవిడ్ బూస్టర్ డోస్ కార్యక్రమం



పొన్నూరు జూలై25( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని సాంబశివ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది సోమవారం ప్రజలకు కోవిడ్ బూస్టర్ డోస్ ను వేశారు. డాక్టర్ షేక్ మీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కాలనీలోని వంద మందికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తగా కోవిడ్ బూస్టర్ డోసును వేసి కోవిడ్ పై అవగాహన కల్పించడంతోపాటు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ షేక్ మీర్ హుస్సేన్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ప్రతి బుధవారం సచివాలయంలో బూస్టర్ డోస్ అందిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ను ప్రభుత్వం ఆదుకోవాలి: జంపని



పొన్నూరు జూలై25( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందినఆటో కార్మికుడు ముద్రబోయిన చిన్న వెంకయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పొన్నూరు ఏఐటీయూసీ నాయకులు తో పాటు సభ్యులు మాచవరం గ్రామం వెళ్లి చిన్న వెంకయ్య పార్థివ దేహాన్ని దర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఎఐటియుసి పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఆటోను నడుపుతూ చాలీచాలని డబ్బులతో కుటుంబాన్ని పోషిస్తున్న చిన్న వెంకయ్య మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రభుత్వం చిన్న వెంకయ్య కుటుంబాన్ని తక్షణమే ఆర్థికంగా సాయం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పొన్నురు నియోజకవర్గ అధ్యక్షులు అరేటి రామారావు ,అటో యూనియన్ అధ్యక్షుడు మిక్కిలి బాబురావు. అటో యూనియన్ నాయకులు విజయకుమార్,నాగరాజు, సాంబయ్య, రాంబాబు, వీర రాఘవులు, సుధీర్,జాని తదితరులు పాల్గొనీ నివాళులర్పించారు.

## గోదావరి వరద ప్రాంతాలలో సంఘం డైరీ పశు దాణా వితరణ: ధూళిపాళ్ల



పొన్నూరు జూలై25( ప్రజా పాలన ప్రతినిధి) :ఇటీవల సంభవించిన గోదావరి వరద బాధిత గ్రామాలలో సంగం డైరీ పాల ఉత్పత్తిదారులకు సహాయార్థముగా పశు దాణా ఉచితముగా సరఫరా చేస్తున్నట్లు డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఆచంట మండలంలోని నాలుగు గ్రామాలకు, పెనుగొండ మండలంలోని నాలుగు గ్రామాలకు, కే గంగవరం మండలంలోని నాలుగు గ్రామాలకు కపిలేశ్వరపురం మండలంలోని ఒక గ్రామమునకు వడ్లమూడి సంఘం డైరీ పశు దాణా కర్మాగారం నుండి ఉచితముగా సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.దాణావాహనాలకు డైరీ మేనేజర్ పి. గోపాలకృష్ణ పచ్చ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వాహనాలు వరద గ్రామాలకు తరలి వెళ్లాయి.

## కొవ్వలికి కాపు సంక్షేమసంఘం అభినందనలు



నరసాపురం, జులై 25 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక తెలగా కళ్యాణమండపం అభివృద్ధి పనుల నిమిత్తం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్నారై కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు తన తల్లిదండ్రులు కొవ్వలి అయ్యన్న నాయుడు, కృష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థం సుమారు 70 లక్షల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించిన నేపథ్యంలో సోమవారం పట్టణ కాపు సంక్షేమసంఘం కార్యవర్గ సభ్యులు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడును ఆయన నివాసంలో కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి బాబ్జి మాట్లాడుతూ పట్టణంలోని గన్నాబత్తుల పెదతాత, తులసమ్మ తెలగా కళ్యాణమండపం ఆధునీకరణ పనులలో భాగంగా అదనపు అంతస్తు నిర్మాణం, ఏసీలు, జనరేటర్, లిఫ్ట తదితర పరికరాలకు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కొవ్వలి రామ్మోహన్ నాయుడు భారీ విరాళాన్ని ప్రకటించడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడును అభినందిస్తున్నామని నూతనంగా నిర్మించనున్న అదనపు అంతస్తును రామ్మోహన్ నాయుడు తల్లిదండ్రులైన కొవ్వలి అయ్యన్న నాయుడు, కృష్ణవేణిల పేరుతో నిర్మించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సంఘం సభ్యులు బళ్ళ వెంకటేశ్వరరావు, భూపతి నరేష్, కోటిపల్లి బ్రహ్మానందం, కోటిపల్లి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, గుగ్గిలపు మురళి, వన్నెంరెడ్డి శ్రీనివాస్, చిట్టూరి కృష్ణ, మండెల కృష్ణస్వామి నాయుడు, మేడిది రాము, పాలూరి బాబ్జి, ఇనుకొండ నానాజీ, కానూరి బుజ్జి, ఆరేటి వేణు, గునిశెట్టి సత్యనారాయణ, నంద్యాల బాబు, పోలిశెట్టి సాంబ, గుగ్గిలపు సూర్యనారాయణ, గునిశెట్టి రామకృష్ణ, పిండి ఆదినారాయణ, కోటిపల్లి ఆనందరావు, దివి సత్యన్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో స్పందన



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 25: ఆర్డిఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్యల అర్జీలను ఆర్డిఓ పద్మావతి కి అందజేశారు. న్యాయబద్ధమైన ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని , ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీలేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆర్డీవో పద్మావతి అన్నారు. డివిజన్ పరిధిలో స్పందన గ్రీవెన్స్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికార యంత్రాంగాన్ని ఆర్డీవో హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 1 వ తేదీ నుండి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన బియ్యం పంపిణీ



భీమవరం, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రధానమంత్రి గరీభ్ కళ్యాణ అన్నయోజన పథకంకింద ఆగస్టు ఒకటవ తేదీనుండి ఎన్.ఎఫ్.ఎస్.ఏ కార్డులోని ప్రతి సభ్యునికి 5 కేజీల బియ్యం ఉచితంగా రేషనుషాపుల వద్ద పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ జె వి మురళి ఆదేశించారు . సోమవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తేదీనుండి ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు కార్డుదారులకు ఎండియు వాహనాల ద్వారా ఈ పాస్ మిషన్లలో కార్డుదారుల ఇంటివద్దనే పంపిణీ చేస్తారని మధ్యాహ్నం 3.30 నిమిషాల నుండి సాయంత్రం వరకు డీలర్లు చౌకధరల దుకాణాలలో ఎన్ ఎఫ్ ఎస్ ఏ కార్డుదారులకు నాన్ సార్టెక్స్ బియ్యం సరఫరా చేయాలని ఆయన ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్డుదారులందరికి రెండు దఫాలలో బియ్యం పంపిణీచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. బియ్యం అక్రమరవాణా, అక్రమనిల్వలు చేయకుండా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని ఎక్కడైనా అక్రమంగా బియ్యం తరలించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్ జాయింటు కలెక్టరు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ కె.కృష్ణవేణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపతి ముర్ము ప్రమాణ స్వీకార చేయటంతో బిజెపి సంబరాలు





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 25: చేసిన శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు నిర్వహిస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. భారతదేశ 15వ రాష్ట్రపతిగా ద్రౌపతి ముర్ము నేడు బాధ్యతలు తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేసిన గుడివాడ బిజెపి నాయకులు పట్టణంలోని ముగ్గు బజార్ సెంటర్లో సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా బాటసారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. భారతదేశ చరిత్రలో మొదటిసారి ఒక గిరిజన మహిళను దేశ అత్యున్నత రాష్ట్రపతి పీఠంపై కూర్చోపెట్టిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని పట్టణ బిజెపి అధ్యక్షుడు అంగడాల సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుత్తికొండ రాజబాబు, పేరం శ్రీనివాసరావు, వలపర్ల వెంకటేశ్వరరావు, కేకేడి ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**చిన్నం శివ నాగేశ్వరరావు మచిలీపట్నం నియోజకవర్గ టి. యన్.టి.యు. సి అధ్యక్షులు**



మచిలీపట్నం టౌన్ : 25 జులై ప్రజాపాలన :ఈనెల 11 తారీఖు నుంచి 14 వ తారీకు వరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికులు, వెహికల్ డిపోలోని డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్ లు, హెల్పర్లు, పార్క్,డ్రైనేజీ,వాటర్ మలేరియా,తదితర డిపార్ట్మెంట్లో పనిచేసే కార్మికుల అందరూ కలిసి హెల్త్ అలవెన్స్ పెండింగ్ ఉన్న జీతం ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాలుగు రోజులపాటు మున్సిపల్ కార్మికుల సమ్మె నిర్వహించారు.అధికార ప్రభుత్వం చర్చిలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మునిసిపల్ కార్మికులను మోసం చేసింది. ప్రభుత్వం ముందుంచిన అన్ని రకాల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని తెలియజేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం 22-7-2022 తేదీన జీవో నెంబర్ 109 విడుదల చేసి హెల్త్ అలవేషన్స్ పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని తెలియజేసింది.ఈ దుర్మార్గపు జగన్ మోసపురెడ్డి అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేయడమే కాకుండా చివరకు ఫ్రంట్ లైన్ వర్కర్లుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సైతం మోసం చేస్తున్నాడు. ఇప్పటికైనా ఈ దుర్మార్గపు చర్యలను ఆపి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెహికల్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు మెకానికల్ తక్షణమే స్కిల్ ఎంప్లాయ్ స్ గా గుర్తించి కనీస వేత అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి. యన్.టి.యు. సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచపర్వాల కాశి విశ్వనాధ్ మరియు టిఎన్టిసి టౌన్ అధ్యక్షులు రాగి చంద్రి మరియు టి. యన్.టి.యు. సి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల ఫిర్యాదులను పోలీస్ స్టేషన్ నుండి స్వీకరించడానికి స్వయంగా కథం కలిపిన జిల్లా ఎస్పీ

మచిలీపట్నం టౌన్ : 25 జులై ప్రజాపాలన:ఆఫీసు గదులలో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటే ప్రజా సమస్యల తీవ్రత, పోలీసు అధికారులు సమస్యల పరిష్కార విషయంలో తీసుకునే చర్యలు, పోలీస్ స్టేషన్ యొక్క పనితీరు స్వయంగా తెలుసుకోలేమని, ఈ రోజు స్వయంగా క్షేత్రస్థాయిలో స్పందన కార్యక్రమ నిర్వహణను జిల్లా ఎస్పీ శ్రీ పి జాషువా ఐపీఎస్ గారు పరిశీలించారు. అందులో భాగంగా ఈరోజు ఆత్కూరు, వీరవల్లి పోలీస్ స్టేషన్లలో స్పందన కార్యక్రమానికి హాజరై, పలు రకాల సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి ఎస్పీ నే స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ అండగా ఉందని,



నిర్ణీత గడువులోపు మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు.స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రధమ ప్రాధాన్యతగా తీసుకొని, ఆ ఫిర్యాదులలో విచారణ యోగ్యమైన ఫిర్యాదులకు తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, భార్య భర్తల విభేదాలు, కుటుంబ కలహాలకు సంబంధించిన ఫిర్యాదులలో కౌన్సిలింగ్ నిర్వహించి, చట్ట పరిధిలో నిర్ణీత సమయంలోపల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని ఆత్కూరు, వీరవల్లి పోలీస్స్టేషన్లో స్పందన కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదుల పరిష్కార విషయంలో జాప్యం, నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడ బోనని హెచ్చరించారు. ఇదేవిధంగా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ వెంకట రామాంజనేయులు స్పందన ఫిర్యాదులను స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈరోజు స్పందన కార్యక్రమానికి అందిన ఫిర్యాదులలో

1. ఉయ్యూరు నుండి బ్రహ్మేశ్వరి అనే మహిళ వచ్చి తను ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నానని, తనతో పాటు ఉద్యోగం చేసే ఒక టీచర్ తన తల్లి వద్ద నుండి పెళ్లి వేడుకకు వెళ్లి వస్తానని సుమారు 3 లక్షల విలువ చేసే బంగారు నగలు తీసుకుని వెళ్లి మా అనుమతి లేకుండా వాటిని తాకట్టుపెట్టి నెలలు గడుస్తున్న ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, వృద్ధురాలని కూడా చూడకుండా నగల గూర్చి అడిగినందుకు భౌతికదాడికి పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు.

2. పమిడిముక్కల నుండి రాజేశ్వరి అనే వివాహిత వచ్చి తనకు వివాహం జరిగి 5 సంవత్సరాలు అవుతుందని, అడిగినంత కట్నం తీసుకురాలేదని అత్తవారింట్లో వేధింపులు నానాటికి అధికమవుతున్నాయని, అంతేకాక నా భర్తకు లేనిపోని మాటలు చెప్పి ఆమెపై అనుమానం కలిగేలా చేయడంతో తన భర్త ఇంటి నుండి కొట్టి పంపించి వేశాడని, తనకు న్యాయం చేయమని ఫిర్యాదు.

## పేర్నినాని కక్ష సాధింపులో భాగంగానే రాజాగారి సెంటర్లో బారికేడ్లు: మాజీమంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్ : 25 జులై ప్రజాపాలన: మచిలీపట్నం నగరంలో రాజాగారి సెంటర్ నందు గల నాలుగు రోడ్ల జంక్షన్ను పేర్నినాని ఆదేశాల మేరకే ఉద్దేశపూర్వకంగా బారికేడ్లతో మూసివేయడం జరిగిందని మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆరోపించారు. స్థానిక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతూ, నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ పోలీసులు, ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేకపోవడంతో వారి కోరిక మేరకు ఈ సమస్యను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్ళేందుకు కొల్లు రవీంద్ర ప్రయత్నించగా కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వక పోవడంతో చివరకి ప్రజల పక్షానా తానే స్వయంగా రాజాగారి సెంటర్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, మునిసిపల్ ప్రతిపక్ష నాయకురాలు సమతా కీర్తి, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్, కుంచెనాని, పిప్పళ్ళ కాంతారావు, కార్పొరేటర్లు దిద్దకుంట సుధాకర్, దేవరపల్లి అనిత, అన్నం ఆనంద్ లతో కలసి నిరసన ధర్నాకు దిగడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గతంలో అనేకమంది అధికారులు వచ్చారు, కానీ ఎప్పుడు బందరు ప్రజలకు ఇబ్బంది కలిగే చర్యలు చేపట్టలేదు. ఏద్కెనా సమస్య వస్తే ప్రజలతో చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అన్వేషించి బందరు ప్రజల మెప్పుపొందారు. కానీ ప్రస్తుతం పేర్నినాని కక్ష సాధింపులో బాగంగా ఈ బారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించడం, పోలీసు అధికారులు కూడా ఉద్దేశపూర్వకంగా రాజాగారి సెంటర్ మూసివేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రాజాగారి సెంటర్, ఈ రోడ్డు స్థానిక ప్రజలకు చాలా ముఖ్యమైనది, ప్రధానమైనది. ఎందుకంటే ఇటువైపు ఆసుపత్రులకు వెళ్ళేందుకు, రైల్వేస్టేషన్కు, కాలేజీలకు వెళ్ళేందుకు ఇదే ప్రధానమైన దారి. ముఖ్యంగా మహిళ ఆసుపత్రులు ఉండటం, గర్భినీలు, అనారోగ్యంతో ఉన్న వారు తిరిగే ప్రదేశం. గతంలో ఎన్నడూ ఈ రోడ్డు వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు గాని దీనిని మూసివేయాలనే సూచనలుగాని లేవు. పోలీసు వారు అక్కడ ఏద్కెన ప్రమాదాలు జరిగే అవకాశమే లేక ఇతర అసౌకర్యంగా వుంటే స్పీడు బ్రేకర్లు ఏర్పాటు, సిగ్నిల్ ల్కెటింగ్ ఏర్పాటు లాంటి ప్రత్యాన్మాయ మార్గాలు అన్వేషించాలి లేదా అక్కడ ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలి కానీ ఆ దారినే మూసేయడం సమంజసం కాదని ప్రజలు వాపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలను ఆపీ ఫైన్ల మీద ఫైన్ లు బాదుతున్న



పోలీసుశాఖ ఇక్కడ ఒక కానిస్టేబుల్ ను ఏర్పాటు చేయలేరా అని ప్రశ్నించారు. బందరులో ప్రధానంగా రాత్రిపూట ఎక్కువగా పశువులు, ఆవులు, గేదేలు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఉండటం వలన చీకట్లో కనిపించక అనేక మంది ప్రమాదానికి గుర్తె గాయాలు పాలయ్యారు, కొంతమంది ప్రాణాలు వదిలారు. ఇది చాలా తీవ్రమైన సమస్య దీనిపై ఏద్కెనా కార్యాచరణ, పరిష్కార మార్గం చూడాలని ఇప్పటికే అనేక సార్లు కోరడం జరిగింది. అలాంటి నిజమైన సమస్యలపై దృష్టి పెడితే ప్రజలు హర్షిస్తారు. కావున తక్షణమే ప్రజా పయోజనాలను, ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని వెంటనే బారికేడ్లను తొలగించి దారిని పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కొల్లు రవీంద్ర ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ ప్రజా పతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

గోకవరం జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి :గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం గోకవరం మండలంలో జరిగింది. స్థానిక కథనం ప్రకారం మండలంలోని కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన భేదంపూడి కృష్ణ ను సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు



# సుందరమ్మ సత్రానికి సంబంధించిన భూ అక్రమాలపై స్పందన కార్యక్రమంలో వినతి: ఏపీ రైతు కూలీ సంఘం

గోకవరం జులై 25 ప్రజా పాలన ప్రతినిధి :పశ్చిమగోదావరి జిల్లా సుందరమ్మ సత్రానికి సంబంధించిన భూమి గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలో సర్వే నంబర్ 411లో సుమారు 102 ఎకరముల దేవాదాయ ధర్మాదాయ భూమి ఆక్రమణలపై సోమవారం నాడు కోరుకొండలో స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే సతీష్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ భూమి దశాబ్దాలు కాలంగా రంప ఎర్రంపాలెం గ్రామానికి సంబంధించిన (టిడిపి, వైసిపి) బడా భూస్వాములు ఆక్రమించుకొని ఆ భూమిలో మామిడి, జీడి మామిడి,



టేకు ,మొదలైన పంటలు వేసి లక్షల రూపాయలు ఎండోమెంట్ అధికారులు, భూస్వాములు అక్రమంగా అనుభవిస్తున్నారని, అలాగే ఈ భూమిని రంపయరంపాలెం గ్రామంలో ఉన్న ఎస్సీ,బీసీ కులాలకు పంచి పెట్టాలని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులకు విన్నవించడం జరిగింది. అయినా ఫలితం శూన్యం. ఈ భూమిపై సమగ్ర విచారణ చేపట్టాలని గతంలో కలెక్టర్ వారికి ,దేవాదాయ ధర్మాదాయ డిసి గారికి వినతి పత్రాలు అందించి వివరించడం జరిగింది. కానీ ఈ అధికారులు ఆ భూమి విషయంలో తల దూర్చడానికి భయపడుతూ ఉన్నారు .రాజకీయ నాయకుల వత్తిళ్లకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఇంతవరకు ఆ ఊరికి ఈవో ని నియమించలేదంటే ఎంతవరకు బడా భూస్వాముల రాజ్యం ఉందో తెలుస్తుందని ఆయన వివరించారు. తక్షణమే ఈ భూమిపై విచారణ చేపట్టి సంబంధిత అధికారుల పైన చర్యలు తీసుకుని ఆ భూమిని నిరుపేదలకు పంచి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల మా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రంపచోరణం డివిజన్ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

## దళితవాడలో నివాసం లేకపోతే వారి సామాజిక నేపథ్యం మారిపోతుందా ?: తెలుగుదేశం పార్టీ ఎస్.సి.సెల్ నాయకులు

మచిలీపట్నం కలెక్టరేట్ : 25 జులై ప్రజాపాలన : దళితులు దళితవాడలలో నివాసం లేకపోతే వారి సామాజిక నేపథ్యం మారిపోతుందా అని తెలుగుదేశం పార్టీ ఎస్.సి.సెల్ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని



కోరుతూ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్.సి. సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బురా? బాలాజీ, రాష్ట్ర నాయకులు చిట్టూరి యువరాజు, 19వ డివిజన్ కార్పొరేటర్, ఎస్.సి.సెల్ మచిలీపట్నం అధ్యక్షురాలు దేవరపల్లి అనితలు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్లో ఎస్.సి.ల హక్కుల కాలరాసే విధంగా పాలన జరుగుతుంది. ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలుగా అమలు చేస్తున్న ఎస్.సి.ల విద్యుత్ సబ్సిడి పథకం 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు ఆ కుటుంబానికి ఉచిత పథకం చాలా సంవత్సరాలుగా అమలులో ఉంది. అయితే ప్రస్తుతం ఈ పథకం అమలులో వివక్ష మొదలైంది. ఎస్.సి. కాలనీలలో నివాసం లేని వారికి ఈ పథకం వర్తించదు, వారు కరెంటు బిల్లులు చెల్లించాల్సిందే అని విద్యుత్ శాఖ చెబుతోంది. కరెంటు బిల్లు చెల్లించని వారి కరెంట్ కట్ చేసి కక్ష సాధిస్తోంది. ఎస్.సి.లు దళిత వాడలో ఉండకపోతే వారి సామాజిక నేపథ్యం మారిపోతుందా ? లేక ధనువంతులై పోతారా ? ఇలాంటి నిర్ణయాల వలన ప్రభుత్వం తిరిగి పురతన కాలంలో లాగా దళితులంటే ఊరికి దూరంగా దళిత వాడల్లోనే ఉండాలి అనే సంకేతాలు ఇస్తుంది. ఇప్పటికే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎక్కడ లేని విధంగా దళితులపై దాడులు, హత్యలు, మాన భంగాలతో రికార్డు సృష్టిస్తోంది. కనీసం గొంతెత్తి మా బాధల గళం వినిపించాలంటే కూడా దేశం ద్రోహంలా ఈ పాలకులు మాపై కక్ష కడుతున్నారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ను నడిరోడ్డుపై దారుణంగా హింసించి, పిచ్చివాడిగా ముద్రవేసి చివరికి ఆతను చనిపోయేవరకు ప్రభుత్వ వేధింపులు ఆగలేదు. ఇది ఒక ఉదాహరణ ఇలాంటివి వేలలో సంఘటనలు జరుగుతున్నా ఎక్కడా దీనికి చమరగీతం పాడే పరిస్థితి కనుచూపుమేరలో మాకు కనిపించడం లేదు. ఈ పరిస్థితులన్నింటిని చూస్తుంటే దళితులను తిరోగమణంవైపు నడిపించి మరలా దళిత వాడలకు తరిమేలా ఈ ప్రభుత్వ చర్రీలు కనిపిస్తున్నాయి. ఇలాంటి చర్యలతో ఈ ముఖ్యమంత్రి మనువాదిలాగా మారి దళితులకు రాజ్యంగం ద్వారా సక్రమించిన హక్కులను కాల రాస్తున్నాడు. ఒకవేళ ఇదే నిజం కాదని ప్రభుత్వం భావిస్తే మా హక్కులకు భంగం కలగకుండా, మా పథకాలను పునరుద్ధరించి మా దళితుల జీవితాలలో వెలుగులు నింపాలని మా దళితుల మాన ప్రాణాలకు రక్షణ కల్పించాలని వారి గౌరవ జీవనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా రాజ్యాంగ హక్కులను తిరిగి పునరుద్ధరించాలని కోరుచున్నామని కలెక్టర్కు వివరిచడం జరిగింది. వారు దీనిపై స్పందించి నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారని ఎస్.సి. నాయకులు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్కృతిక సెల్ అధికార ప్రతినిధి బొడ్డు నాగరాజు, రాష్ట్ర టి.ఎన్.టి.ఎస్.ఎఫ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం సురేష్, డివిజన్ ఇంచార్జి బండారు నాని , పట్టణ మహిళ అధ్యక్షురాలు వసంత కుమారి, ఎస్సీ సెల్ పట్టణ సెక్రెటరీ చిన్నం శేఖర్ ,మండల ఎస్సీ సెల్ కార్యదర్శి లింగం విజయ్, చీలి సుమన్, కొల్లూరి రాజు, చిన్నం నరసింహ లుఎస్.సి.సెల్ నాయకులు, కార్యకర్తలు, స్తానిక దళితులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరద బాధితులకు కృష్ణునిపాలెం టిడిపి నేతలు ఆర్థిక సాయం

గోకవరం జులై 25 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయినటివంటి ప్రజలను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు స్పందించిన గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు ఆ పిలుపు మేరకు విరాళాలు సేకరించి 26,200 రూపాయలను జ్యోతుల నెహ్రూ కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి ముందుకొచ్చిన కృష్ణుని పాలెం తెలుగుదేశం నాయకులకు జ్యోతుల నెహ్రూ అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ తో పాటు తెలుగుదేశం సీనియర్ నాయకులు గోకవరం క్లస్టర్1 ఇన్చార్జ్ కన్నబాబు, మంతెన నీలాద్రి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంగరపు రాజు, కృష్ణుని పాలెం స్కూల్ చైర్మన్ బోలగుండ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈ లక్షణాలుంటే గుండె పోటుకు దారి తీస్తున్నట్లే...





ఉరుకు పరుగుల జీవితంలో మనందరినీ ఎన్నో వ్యాధులు చుట్టుముడు తుంటాయి. రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు కొందరు ఉంటారు.ఆయాసము, కాళ్ళ వాపు ముఖ్యమైన సంకేతాలు. బరువు పెరగడము, అంతకుముందు తేలికగా చేయగలిగిన పనులు చేసేటపుడు కష్టముగా అనిపించము (ఉదాహరణ: ఇంటి లో మెట్లు ఎక్కటం ) ముందు వచ్చే సంకేతాలు. కొంత మందికి ఛాతీలో నొప్పి రావచ్చు.ముఖ్యంగా అలాంటివారు పలు రోగాలపై స్పృహతో ఉండాలంటున్నారు నిపుణులు. మనందరి శరీరానికి గుండె చాలా ముఖ్యమైనది. జీవించి ఉండాలంటే.. గుండె సరిగ్గా కొట్టుకోవడం చాలా ముఖ్యం. అయితే గుండెపోటుకు ముందు మీ శరీరం మీకు నిరంతరం సంకేతాలు ఇస్తుందని మీకు తెలుసా? మీరు దీన్ని అర్థం చేసుకోకపోయినా.. విస్మరించినా.. మీరు రిస్క్‌లో పడినట్లేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె సరిగా పనిచేయడం ఆగిపోతే పలు సంకేతాలు తరచుగా వస్తాయని పేర్కొంటున్నారు. నిపుణుల నివేదికల ప్రకారం.. గుండెపోటుకు ముందే మన శరీరం అనేక సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. మనం ఎల్లప్పుడూ ఈ సంకేతాలపై శ్రద్ధ వహించాలి. వాటిని ఏ పరిస్థితిలోనైనా విస్మరించకూడదు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

1.ఛాతీపైబిఒత్తిడి..

గుండెపోటు సంకేతాల్లో ఛాతీపై ఒత్తిడి పురుగుతుంది. ఆంజినా అని కూడా పిలుస్తారు. ఈ సమయంలో మీకు సరిగా ఊపిరాడదు.. నాడీ కూడా కొట్టుకున్నట్లు అనిపించదు. మీ గుండెకు తగినంత ఆక్సిజన్ ఉన్న రక్తం లభించనప్పుడు ఛాతీ నొప్పి తరచుగా సంభవిస్తుంది. తరచుగా ప్రజలు ఈ ఒత్తిడిని విస్మరిస్తారు. అయితే ఈ ఒత్తిడి స్థిరంగా ఉంటే గుండెపోటు రావచ్చు.

2. చల్లనిచెమటపట్టడం..

మీకు అకస్మాత్తుగా తల తిరగడం లేదా మీకు చల్లగా చెమటలు పట్టడం వంటివి ఉంటే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించండి. చాలా సార్లు, మంచి ఆహారం తీసుకున్న తర్వాత కూడా, మనకు నిరంతరం బలహీనంగా అనిపిస్తుంది. ఇది కూడా గుండె సమస్యల లక్షణమని నిపుణులు సూచిస్తున్నారు. పూర్తి ఆరోగ్యం సలహాలు కోసం వైద్య నిలయం గ్రూపులో లింక్స్ లో చూడాలి

3.శ్వాసబిసమస్య..

గుండె కాకుండా, రక్త ప్రసరణ సరిగా జరగకపోతే.. ఎక్కువగా ప్రభావితమయ్యే రెండవ అవయవం ఊపిరితిత్తులు. ఊపిరితిత్తులలో రక్తం సరఫరా లేకపోవడం వల్ల మీకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలవుతుంది. సరిగ్గా ఊపిరి తీసుకోలేకపోతే మీ మెదడుకు ఆక్సిజన్ తక్కువగా చేరుతుంది.

4.అలసటబినిద్రలేమి

మంచి డైట్ వర్కవుట్ చేసిన తర్వాత కూడా మీరు ఎటువంటి కారణం లేకుండా చాలా అలసిపోయినట్లు అనిపిస్తే మీ గుండెకు రక్త ప్రసరణ తగ్గిపోవచ్చు. ధమనులలో ఫలకం ఏర్పడటం వల్ల కూడా ఇది జరుగుతుంది. ఇదే కాకుండా, గుండెపోటు అతి ముఖ్యమైన లక్షణం నిద్ర లేకపోవడం. నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో అనేక రకాల వ్యాధులు పుట్టుకొస్తాయి. ఇలాంటి పరిస్థితిలో మీకు నిద్రలేమి ఎక్కువగా ఉంటే.. వైద్యుడిని సంప్రదించడం మేలు.

5.గుండెబలహీనంఉన్నవాళు ృఆహారంబినియమాలు

సొరకాయ జ్యూస్ అదే లౌకీకా జ్యూస్ అని చెబుతారు. కొన్ని సార్లు తీసుకోవచ్చు, నెలకు ఒకసారో అలా తీసుకోవచ్చు. గుండె బలం కోసం మంచి విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి.

గుమ్మడి కాయ, పుచ్చగింజలు, గుమ్మడి గింజలు, కిడ్నీ బీన్స్, ఆపిల్, మొ.

గుండె పనితనం కేవలం చేడు రక్తాన్నీ మంచి రక్తాన్నీ వేరు చేస్తూ మిగిలిన భాగాలకు పంపింగ్ చేస్తుంది.రక్తంలో అక్షీజన్ ని పంపుతుంది.

అయితే ఇలా చేస్తో చేస్తూ చెడు అంతా పోకుండా నాళాల్లో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి అందువల్ల స్టెంత్, బైపాస్ సర్జరీ చేస్తున్నారు. సరేబీ వెల్లులిపాయలు natural blood thinners. ఇవి రక్తాన్ని పలుచన చేస్తాయి తద్వారా గుండెల్లో వ్యర్థాలను దాటుకుని floating బాగుంటుంది. కానీ ఆ వ్యర్థాలు ఎలా పోతాయి అంటే చిన్న చిన్న వ్యాయామాలు చెయ్యడం ద్వారా గుండెకి చాలా మంచి చేస్తాయి.

సరే, వ్యాయామాలు మేలు చేస్తాయి కానీ మీ ముందు తరాల్లో అమ్మమ్మకు నాయనమ్మకో గుండె జబ్బు హిస్టరీ ఉంటే అప్పుడు చేయగలిగేది ఏంటి?–

సమతులమైన ఆహారం తీసుకోవాలి.

ఇక్కడ ఒక విషయం కో రిలేటెడ్ గా ఉంది. చూడండి.

చిన్నపట్టి నుండీ మాంసాహారం తీసుకునే వాళ్ళకి మొదటి తరంలో బానే ఉంటుంది కానీ రెండో తరం వాళ్లలో శరీరం మీద గడ్డలూ, కొన్ని గుల్లలూ, కొన్ని చోట్ల దద్దుర్లు రావడం కనిపిస్తుంది. అక్కడే నిర్లక్ష్యం చేస్తారు.ఇక మూడో తరం వచ్చేసరికి టాటా గారికి గుండె జబ్బు ఉంది., తప్పకుండా మనవడికి వచ్చే అవకాశం ఉంది.అంటే దీనికి మూలాలు మూడు తరాలు ముందే ఉంటున్నాయి.ముఖ్యమైన అవయవాలు గుండె. ఊపిరితిత్తులు, లివర్, కిడ్నీలు ఇంకా జీర్ణకోశం మొ.మనం తీసుకునే ఆహారం జీర్ణక్రియకీ, మన జీన్స్ ని మోటివేట్ చెయ్యడానికీ లివర్ పాంక్రీస్ పనిచేస్తాయి.ఆహారం జీర్ణం అవ్వడానికి సెక్రెషన్స్ ఈ అవయవాల నుండీ వస్తాయి. తద్వారా ఆకలి పుడుతుంది. జీర్ణం అవుతుంది.కానీ ఈ జీర్ణం అయినా ఆహారం రక్తంగా మారడానికి కిడ్నీలు ఉపయోగపడతాయి. ఇవే ద్రవాలని వేడకత్తె పని కూడా చేస్తాయి.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మిస్ అయిపోతామండీ

గుండె అయినా ఏదైనా సరే రక్త ప్రసరణ సమంగా లేని వాళ్ళు కొంచెం ఆవ నూనె వేడి చేసి, శిరస్సు తప్ప, ముఖం మీద, కాళ్ళూ మొదలుగా పాదాల వరకూ (చడ్డీ వేసుకోండి) ఆవనూనెతో మర్దనా చేసుకోండి. కొద్దీ సేపు ఎండలో కూడా ఉండండి. ఎండలో ఉన్నంత సేపు మనసు నిండా ఊపిరి తీసుకుంటూ నా శరీరంలోకి పూర్తిగా సూర్యుని శక్తిని పొందుతున్నానూ అనుకుని మెల్లగా బ్రీతింగ్య సాధన చెయ్యండి.గంట తర్వాత స్నానం చెయ్యండి.

శరీరంలో చెడు మొత్తం పోతుంది.

స్ట్రేట్చింగ్ చాలా మంచిది.

కాఫీ లిమిటెడ్ గా తీసుకోండి. బాదాం తీసుకోవచ్చు, జీడీ పప్పు వద్దు, వెల్లులి రెబ్బలు అన్నం పొంగు మీద ఉడికించి తీసుకోండి. మేలు చేస్తుంది.

# ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను నయం చేయడం..!

క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే అంత తేలికగా నయం చేయవచ్చు. అయితే క్యాన్సర్‌ను గుర్తించడంలో రెండు అంశాలు ఎంతో కీలకం. అవి.. 1. క్యాన్సర్ వ్యాధి ముందస్తు లక్షణాల గురించి తెలుసుకోవడం 2. స్క్రీనింగ్.

1) ముందస్తు లక్షణాలు: గడ్డలు, అసాధారణ రక్తస్రావం, దీర్ఘకాలం పాటు అజీర్తి మొదలైనవి క్యాన్సర్ ముందస్తు లక్షణాల్లో కొన్ని. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి, పెద్ద పేగు క్యాన్సర్‌లను ఈ లక్షణాల ద్వారా ముందుగానే గుర్తించవచ్చు. 2) స్క్రీనింగ్: ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో నిగూఢంగా ఉన్న క్యాన్సర్‌ను స్క్రీనింగ్‌తో గుర్తించవచ్చు. లక్షణాలు బయటపడని వ్యక్తుల్లో నిర్వహించే సాధారణమైన, సులభమైన పరీక్ష ఇది.

సెక్స్‌లో పాల్గొనడం మొదలుపెట్టిన మూడేళ్ల నుంచి గర్భాశయ ముఖద్వారానికి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. సాధారణ పి.ఎ.పి పరీక్షా పద్ధతిలో ఏడాదికోసారి స్క్రీనింగ్ చేయించుకోవాలి. లిక్విడ్ బ్రెస్ట్ పి.ఎ.పి పరీక్ష రెండేళ్లకోసారి చేయించుకుంటే సరిపోతుంది. 30 ఏళ్లు పైబడిన వాళ్లు, మూడేళ్లకోసారి పి.ఎ.పి పరీక్ష, హెచ్.పి.వి డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది. కానీ హెచ్.ఐ.వి ఉన్నవారు, అవయవ మార్పిడి, కీమోథెరపీ చేయించుకున్నవారు, మత్తుపదార్థాలకు బానిసలైనవారిలో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఏడాదీ పైన చెప్పిన పరీక్ష చేయించుకోవాలి. పదేళ్లు నిండిన ఆడపిల్లలకు, 46 ఏళ్ల లోపు మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సీన్ ఇప్పించడం వల్ల 90్న ఈ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చు.

వీరికి క్యాన్సర్ ముప్పు

పొగ తాగడం, పొగాకు నమలడం(జర్దా, పాన్ మసాలా, గుట్కా) అలవాట్లు ఉన్నవారు

మద్యానికి బానిసలైనవారు, కాలేయ వ్యాధులు కలిగినవారు




వ్యాయామం చేయనివారు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకునేవారు, ఊబకాయులు

పీచు పదార్థం తక్కువగా, మసాలాలు ఎక్కువగా తినేవారు

మహిళలకు క్యాన్సర్ పరీక్షలు తప్పనిసరి

40 ఏళ్లు దాటిన మహిళలు ఏడాదికోసారి వైద్యుల సహాయంతో రొమ్ము పరీక్ష, మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి.

20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు మహిళలు మూడేళ్లకోసారి వైద్యులతో రొమ్ము పరీక్ష చేయించుకోవాలి.

20 ఏళ్లు నిండిన మహిళలు, కణుతులు, గడ్డల కోసం ఇంటి దగ్గరే రొమ్ములు పరీక్షించుకుంటూ ఉండాలి.

పురుషులకు సైతం...ప్రోస్టేట్ క్యాన్సర్: 60 ఏళ్లు నిండిన పురుషులు ప్రతి ఏడాదీ ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరికైనా ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లయితే, 40 ఏళ్ల వయసు నుంచే ప్రోస్టేట్ స్క్రీనింగ్ చేయించుకోవాలి.

# పార్స్ ఏ.పీ స్టేట్ (రిటైర్డ్ ఎంప్లాయిస్ విభాగము)కు వడ్లాన రమేష్ కుమార్ నియామకం



జులై 25 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ ఏ.పీ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ విభాగము కు వైస్ ప్రెసిడెంట్ గా వడ్లాన రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవి కుమార్ , వడ్లాన రమేష్ కుమార్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు గుంటూరు మరియు నరసరావుపేట పార్లమెంట్స్ పరిధిలో రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వీరి పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వడ్లాన రమేష్ కుమార్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

# వానా కాలం.. జర భద్రం! జలుబు, దగ్గు వేధిస్తే..!

వానలు దంచేస్తున్నాయి. ఈ కాలంలోని చల్లని వాతావరణం ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో, ఏమరుపాటుగా ఉంటే అనారోగ్యాలనూ తెచ్చి పెడుతుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. తదనుగుణంగా జాగ్రత్తగా నడుచుకోవాలి. వానాకాలం ప్రభావం మూలంగా త్రిదోషాల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటూ ఉంటాయి. మరీముఖ్యంగా ఈ కాలంలో వాత, పిత్త దోషాలు కలిగిన వారికి వివిధ రకాల రుగ్మతలు తిరగబెడుతూ ఉంటాయి.వాత: వర్షాకాలంలోని ఆమ్లసహిత వాతావరణం మూలంగా, వాతం పెరిగి, జీర్ణశక్తి సన్నగిల్లుతుంది.పిత్త: వానాకాలంలో క్షీణించిన జీర్ణశక్తి మూలంగా వేడి పెరగడంతో పాటు, పిత్తం కూడా పెరుగుతుంది. వానాకాలం చల్లని వాతావరణంతో పాటు, ఆ లక్షణాలు ఇబ్బంది పెట్టడం మొదలుపెడతాయి.

కాబట్టి వర్ష రుతువులో వాతం పెరగడం, పిత్తం పేరుకుపోవడం మూలంగా ఈ కాలంలో కొన్ని రకాల సమస్యలు విపరీతంగా వేధిస్తాయి. కాబట్టి వాతం, పిత్తాలను సమతుల్యం చేసే ఆహారపుటలవాట్లు, జీవనశైలి మార్పులను స్వాగతించాలి. లేదంటే వర్ష రుతువులో వేధించే టైఫాయిడ్, కలరా, కామెర్లు, జలుబు, దగ్గు మొదలైన ఇబ్బందులు తప్పవు. ఈ రుగ్మతలు దరి చేరకుండా ఉండాలంటే అభ్యంగనం లేదా నూనెతో మర్దన, స్వేదనం, బస్తి చికిత్సలను క్రమంతప్పక అనుసరించాలి.జలుబు, దగ్గు వేధిస్తే....వర్షాకాలం జలుబు, దగ్గు అత్యంత సహజం. ఈ రుగ్మతలను తేలికగా వదిలించుకోవాలంటే....కొన్ని చుక్కల నిమ్మరసం, చిటికెడు దాల్చినచెక్క పొడి, అర చెంచా తేనెలను కలిపి రోజూ రెండు పూటలా తీసుకోవాలి.రోజంతా గోరువెచ్చని నీళ్లు తాగుతూ ఉండాలి. వేడినీళ్లు జలుబు, దగ్గు, గొంతునొప్పులకు కారణమయ్యే వైరస్‌లతో పోరాడే శక్తినిస్తాయి. అలాగే శరీరంలోని ఇన్‌ఫెక్షన్లను బయటకు తోలి, శరీరానికి సరిపడా హైడ్రేషన్‌ను అందిస్తాయి.


రోజుకొక ఉసిరి కాయ తింటూ ఉన్నా కాలేయం ఆరోగ్యం భేషుగ్గా ఉండి, రక్త ప్రసరణ మెరుగై వ్యాధికారక క్రిముల నుంచి రక్షణ పొందగలుగుతాం!అవిసె గింజలను నీళ్లలో చిక్కబడేవరకూ ఉడికించి, వడకట్టాలి. ఈ కషాయంలో నిమ్మరసం, తేనెలను కలిపి తీసుకున్నా జలుబు, దగ్గులు తగ్గుతాయి.నల్లమిరియాలు, బెల్లం, జీలకర్ర నీళ్లలో మరిగించి, తీసుకున్నా జలుబు, దగ్గు వల్ల పట్టేసిన ఛాతీ వదులై ఊపిరి అందుతుంది.

క్యారట్ రసం తాగడం వల్ల జలుబు దరి చేరకపోగా, వచ్చిన జలుబు కూడా త్వరగా తగ్గిపోతుంది.జ్వరాలు బలాదూర్‌ఆయుర్వేదం జ్వరాలను రెండు రూపాల్లో అంచనా వేస్తుంది. జ్వరాన్ని జ్వరంగానూ లేదా ఇతర రుగ్మతల లక్షణంగానూ పరిగణించి, తదనుగుణ చికిత్స అందిస్తే రుగ్మత అదుపులోకి వస్తుంది. రుతువును బట్టి ఆ కాలంలో వచ్చే జ్వరాలకు ఆయుర్వేదంలో వేర్వేరు పేర్లు ఉన్నాయి. వర్ష రుతువులో వచ్చే జ్వరాలకు ఆయుర్వేదంలో 'వతజ జ్వరం' అని పేరు. ఈ జ్వరాలకు ఆయుర్వేదంలో చక్కని చిట్కాలు ఉన్నాయి.గ్లాసుడు నీళ్లలో చిటికెడు దాల్చినచెక్క పొడి, చిటికెడు మిరియాలపొడి కలిపి వేడి చేసి, నిమ్మరసం కలుపుకుని తాగితే జ్వరంతోపాటు, గొంతు నొప్పి కూడా తగ్గుతుంది.జీలకర్ర అద్భుతమైన యాంటీసెప్టిక్! జీలకర పొడి కలిపి మరిగించిన నీటిలో తేనె కలుపుకుని తాగితే వర్షాకాల సంబంధ జ్వరాలు తగ్గుముఖం పడతాయి.

# సిరిధాన్యాలతో మధుమేహానికి చెక్

వరి అన్నానికి బదులు సిరిధాన్యాలను(మిల్లెట్స్) ఆహారంగా తీసుకోవడం వల్ల టైప్–2 మధుమేహం వచ్చే అవకాశాలు బాగా తగ్గిపోతాయని, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని తాజా అధ్యయనంలో తేలింది. మధుమేహ వ్యాధిగ్రస్థులు, వ్యాధి అంచున ఉన్న వాళ్లు, రాకుండా జాగ్రత్త పడాలనుకున్న వాళ్లు సిరిధాన్యాల భోజనంపై దృష్టి సారించాలని ఈ అధ్యయనం సూచిస్తోంది. హైదరాబాద్‌లోని ఇక్రిశాట్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ ఈ అధ్యయనంలో పాల్గొన్నాయి. 11 దేశాల్లో అధ్యయనం చేశారు. ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్ పేరుతో అధ్యయన పత్రాన్ని ప్రచురించారు. ప్రతీ రోజూ ఆహారంగా సిరిధాన్యాలను తీసుకున్న మధుమేహ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలు 12–17 శాతం, ప్రీ–డయాబెటిస్ వారికి 17 శాతం మేర తగ్గినట్లు అధ్యయనంలో తేలింది.సిరిధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల మధుమేహ రోగులు ప్రీ–డయాబెటిక్ స్థాయికి, ప్రీ–డయాబెటిక్ స్థాయిలో ఉన్న వారు సాధారణ వ్యక్తుల స్థాయికి వచ్చినట్లు గుర్తించారు. ఈ ఆహారంతో గ్లైసీమిక్ స్పందనలు కూడా బాగున్నట్లు తేలింది. వెయ్యి మందిపై దీర్ఘకాలంపాటు జరిగిన ఈ అధ్యయనాన్ని మధుమేహం మీద జరిగిన అతిపెద్ద క్రమబద్ధమైన సమీక్షగా ప్రకటించారు. మళ్లీ సిరిధాన్యాలను భారతీయుల దైనందిన ఆహారంలో భాగం చేయాలని ఈ అధ్యయనం సూచించింది. మొత్తం 11 రకాల సిరి ధాన్యాలను అధ్యయనం చేశారు. ఉడికించిన తర్వాత కూడా వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ పెరగడం లేదని గుర్తించారు. కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, అరికెలను సిరిధాన్యాలుగా పరిగణిస్తారు.

# మధుమేహం అదుపులోకి రాకపోతే..



మధుమేహం అదుపులోకి రాకుండా మొండిగా మారితే, దాన్ని సంతులనం చేసే యోగాసనాలు సాధన చేయాలి. అవేంటంటే... అర్ధ మత్స్యేంద్రియాసనం: ఈ ఆసనం ఎలా వేయాలంటే... ముందుగా రెండు కాళ్లు చాపి కూర్చోవాలి. కుడి కాలును పిరుదుల దగ్గరకు మడిచి ఉంచాలి. ఎడమ కాలును మడిచి, కుడి మోకాలు దగ్గర పాదాన్ని నేలకు ఆనేలా ఉంచాలి. కుడి చేతిని కుడి మోకాలు మీదుగా తిప్పి, పాదం పైన పట్టుకోవాలి. ఎడమ చేతిని నడుము వెనకకు చేర్చి, అరచేతిని నేల మీద బోర్లా ఆనించి ఉంచాలి. తలను వెనక్కి తిప్పి చూస్తూ, ఈ భంగిమలో పది సెకన్ల పాటు ఉండి, రెండో వైపు కూడా సాధన చేయాలి. నాడీశోధన ప్రాణాయామం: సుఖాసనంలో కూర్చుని, ఎడమ చేతిని అపానముద్రలో ఉంచాలి. కుడి నాసికా రంధ్రాన్ని కుడి బొటనవేలితో మూసి ఉంచి, గాలిని పీల్చి వదలాలి. తర్వాత ఎడమ బొటనవేలితో ఎడమ నాసికా రంధ్రాన్ని మూసి గాలి పీల్చి వదలాలి. ఇలా మూడు నిమిషాల పాటు చేయాలి.



## ‘ఎన్టీఆర్ 30’ హిట్టయితేనే..

# బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గత ఏడాది ‘పుష్ప’తో ప్రేక్షకులను పలకరించి బ్లాక్ బస్టర్ హిట్ ను ఖాతాలో వేసుకున్నాడు. ఎర్ర చందనం స్మగ్లింగ్ నేపథ్యంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ వారు పాన్ ఇండియా స్థాయిలో నిర్మించారు. డిసెంబర్ 17న మొత్తం ఐదు భాషల్లో రిలీజ్ అయిన ఈ చిత్రం.. నెగటివ్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ అద్భుతమైన కలెక్షన్స్ తో సూపర్ డూపర్ హిట్ గా నిలిచింది.ఇప్పుడు ఈ మూవీకి పార్ట్ 2 కూడా రాబోతోంది. ‘పుష్ప ది రూల్’ టైటిల్ తో తెరకెక్కనున్న ఈ చిత్రం.. త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతోంది. ప్రస్తుతం సుకుమార్ స్క్రిప్ట్ లో పలు మార్పులు చేర్పులు చేస్తున్నారని టాక్ నడుస్తోంది. ఇదిలా ఉంటే.. బన్నీ గతంలో స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో ఓ మూవీని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ‘చ%ూూా%21’ వర్కింగ్ టైటిల్ తో ఓ పోస్టర్ ను కూడా విడుదల చేశారు.ఈ సినిమాను యువసుధ ఆర్ట్స్ జిఎ 2 పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించాల్సి ఉంది. పుష్ప రెండు పార్ట్ లు కూడా పూర్తి అయిన తర్వాత ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ అవుతుందని అన్నారు. కానీ రీసెంట్ గా మెగాస్టార్ చిరంజీవి–రామ్ చరణ్ లను హీరోలుగా పెట్టి కొరటాల శివ రూపొందించిన ‘ఆచార్య’ బాక్సాఫీస్ వద్ద ఘోరంగా బోల్తా పడింది. అసలు కొరటాల నుండి ఇలాంటి సినిమా ఊహించలేదని చాలా మంది పెదవి విరిచారు.ఇన్నాళ్లు అపజయం ఎరుగని దర్శకుడిగా చలామణి అయిన కొరటాల శివ.. ఆచార్యతో భారీ ఫ్లాప్ ను మూటగట్టుకున్నాడు. ఈ నేపథ్యంలోనే వరుస హిట్స్ తో దూసుకుపోతున్న బన్నీ.. ఇప్పుడు కొరటాలతో సినిమా అంటే వెనకడుగు వేస్తున్నాడట. ప్రస్తుతం కొరటాల శివ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో ఓ సినిమా చేయబోతున్నాడు. ‘ఎన్టీఆర్ 30’ వర్కింగ్ టైటిల్ తో ఈ మూవీ ప్రారంభం కాబోతోంది.నందమూరి తారకరామారావు ఆర్ట్స్ యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై పాన్ ఇండియా స్థాయిలో నిర్మితం కాబోతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు.ఇప్పటికే ఈ మూవీ నుండి బయటకు వచ్చిన గ్లింప్స్ విశేషంగా ఆకట్టుకుంది. మరికొద్ది రోజుల్లో రెగ్యులర్ షూటింగ్ సైతం షురూ కానుంది. అయితే ఈ సినిమా హిట్టయితేనే.. ‘చ%ూూా%21’ చేసేందుకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఇప్పుడు బన్నీతో సినిమా చేయాలంటే.. ఎన్టీఆర్ కు కొరటాల హిట్ ఇవ్వాల్సిందే అని అంటున్నారు.

# హీరోయిన్ గా కమెడియన్ డాటర్



సినిమా ప్రపంచంలో వారసత్వం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఈ రూట్లో సక్సెస్ అయిన వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. కేవలం బ్యాగ్రౌండ్ ఉంటేనే సరిపోదు మంచి టాలెంట్ ఉంటేనే ఎవరైనా నిలదొక్కుకుంటారు అని చాలాసార్లు రుజువు అయింది. ఇక కమెడియన్స్ ఫ్యామిలీకి చెందిన వారసులు కూడా సినిమా ప్రపంచంలో వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక 30 ఇయర్స్ ఇండస్ట్రీ డైలాగ్ తో ఎంతగానో క్రేజ్ అందుకున్న కమెడియన్ పృథ్వి కూతురు కూడా త్వరలోనే హీరోయిన్ గా ఇండస్ట్రీలో బిజీ అవ్వాలని అడుగులు వేస్తోంది. గతంలోని పృధ్వి తన పిల్లల సినిమా ఎంట్రీ విషయం గురించి ముందుగానే క్లారిటీ ఇచ్చాడు. ముఖ్యంగా తన కూతురు నటిగా ప్రత్యేకంగా గుర్తింపును అందుకోవాలని అనుకుంటుంది అని.. ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంది అని వివరణ ఇచ్చాడు.కొత్త రంగుల ప్రపంచం అనే సినిమా ద్వారా పృథ్వీరాజ్ కూతురు శ్రీలు హీరోయిన్ గా వెండి తెరకు పరిచయం కాబోతోంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పనులన్నీ కూడా ఫినిష్ అయ్యాయి. త్వరలోనే సినిమా కూడా విడుదల కాబోతోంది.ఇక ఈ సందర్భంగా నన్ను ఆదరించినట్లే నా కూతురుకి కూడా మీ సపోర్ట్ కావాలి అని పృథ్వీరాజ్ ఒక వీడియోలో వివరణ ఇచ్చాడు. తప్పకుండా ఈ సినిమా ఆమెకు మంచి గుర్తింపును లభిస్తుంది అని నటనలో అలాగే డ్యాన్స్ లో కూడా తన కూతురు ఎంతో శిక్షణ తీసుకుందని కూడా అన్నారు.


ఇక ఈ సినిమా ద్వారానే పృథ్వీరాజ్ సన్నిహిత స్నేహితుడు కుమారుడు క్రాంతి కూడా హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఈ సినిమా రెగ్యులర్ ప్రమోషన్స్ విషయంలో మరింత డోస్ పెంచాలని కూడా పృధ్వి ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక గతంలో రాజకీయ నాయకుడిగా కూడా పృధ్వి తన అదృష్టాన్ని పరీక్షించుకున్న విషయం తెలిసిందే. ఇక మళ్ళీ ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో కూడా బిజీ అవ్వాలని ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు.

# లెక్కలు అర్ధంకాకపోతే అలాగే ఉంటుది జాన్వీ!



అతిలోక సుందరి వారసురాలిగా బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన జాన్వీకపూర్ కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. నటిగా పరిణితి చెందుతూ హిందీ పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు దక్కించుకునే దిశగా అడుగుల వేస్తోంది. తండ్రి బోనీకపూర్ సూచనలు..సలహాలు పాటిస్తూ కెరీర్ విషయంలో తప్పటడుగులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది.తల్లికి తగ్గ తనయ అనిపించుకునేందుకు నిరంతరం కృషి చేస్తోం ది. తాజాగా బ్యాటీ గుడ్ లక్ జెర్రీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా అమ్మడు చేసిన వ్యాఖ్యలకు ట్రోలింగ్ బారిన పడింది. ఇంతకీ జాన్వీ ఏమంది? ఎందుకు ట్రోలింగ్ కి గురైందో? తెలియాలంటే అసలు విషయంలో కి వెళ్లాల్సిందే. జాన్వీ కి స్కూల్ డేస్ లో హిస్టరీ సబ్జెక్ట్ అంటే ఎంతో ఇష్టమట. గణితం అంటే అస్సలు గిట్టేది కాదిట. ఇక్కడ హిస్టరీబిగణితాన్ని ముడిపెట్టి మాట్లాడింది. కాలిక్యూలేటర్ కనిపెట్టిన తర్వాత లెక్కలు చేయడం సులువైపోయింది. అలాంటప్పుడు కష్టపడి ఆల్ జీబ్రా నేర్చుకోవడం దేనికి? అందువల్ల ఉపయోగం ఏంటి? మ్యాథ్స్ కోసం ఎందుకలా తలలు బద్దలు కొట్టుకుంటారు? చరిత్ర..సాహిత్యం జనాల్ని సంస్కరవంతుల్ని చేస్తున్నాయి.మరి లెక్కలు ఏం నేర్పిస్తున్నాయి? బేసిక్ లెక్కలు వరకూ ఒకే ఆపై వాటివల్ల నిత్య జీవితంలో ఉపయోగం ఏంటి? గణితం జీవితంలో మిమ్మల్ని నెమ్మదించేలా చేస్తుందని తన లాజిక్ ని చెప్పే ప్రయత్నం చేసింది. దీంతో జాన్వీకపూర్ కి లెక్కలు రావనుకుంటా? అందుకే ఇలాంటి లాజిక్ లు చెబుతుందంటూ ట్రో లింగ్ బారిన పడింది.కాలిక్యూలేటర్ ద్వారా ఆల్ జీబ్రా చేసేందుకు జాన్వీ ప్రయత్నిస్తుందా? ఏంటి? ఇక్కడే జాన్వీ లాజిక్ చచ్చిపోయింది. ముందుకు సాగండి ఇంకా ఇలాంటివి చాలా చూడాలి. లక్షల ఫీజులు కట్టి ఇంటర్నేషనల్ స్కూల్లో చదివిన వారి నాలెడ్జ్ ఎలా ఉంటుంది? అనడానికి రుజువు గా జాన్వీని ఎత్తిచూపుతున్నారు. మీకు లెక్కలు రాకపోతే గణితాన్ని ఎందుకు నిందిస్తారు? అని జాన్వీపై ఊ మండిపడుతున్నారు.జాన్వీకి కూడికలు..తీసివేతల దగ్గర నుంచి మళ్లీ నేర్పిస్తే తప్ప లెక్కల గురించి పూర్తిగా అవగాహన రాదంటూ కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. లెక్కలు ఎలాగూ రావు కాబట్టి కాలేజీలో అమ్మడు వాటికి దూరంగా ఉండే గ్రూప్ నే తీసుకుని ఉంటుంది. లెక్కలు అర్ధంకాని వారి పరిస్థితి దాదాపు జాన్వీలాగే ఉంటుంది.

# ప్రభాస్ హాలీడే ఫేవరేట్ స్పాట్ ఏంటో తెలుసా?



టాలీవుడ్ స్టార్ హీరోలు గత కొంత కాలంగా వరుస షూటింగ్ లతో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. కరోనాకు ముందు షూటింగ్ లు పూర్తి కాగానే నచ్చిన స్పాట్ కి ప్లేస్ కి లేదా కంట్రీ వెళ్లిపోయి అక్కడ సదగా గడిపేయడం.. అక్కడ వీధుల్లో ఫ్రీ మ్యాన్ లా అందరితో కలిసి పోయి విహరించడం చేస్తుంటారు. ఇక పెళ్లైన హీరోల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు తన షూటింగ్ పూర్తయిందా వెంటనే ఫ్యామిలీతో వెకేషన్ కి వెళ్లిపోతుంటారు. ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో విహరిస్తూ ఆ మధుర క్షణాలని ఆస్వాదిస్తుంటారు.మెగా హీరో రామ్ చరణ్ కూడా ఈ మధ్య వైఫ్ ఉపాసన కారణంగా వెకేషన్ కి విదేశాల్లో విహరిస్తూ ఆ మధురాను భూతులని అభిమానులతో పంచుకుంటు న్నారు. పలు ఫొటోలని షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తున్నారు. అయితే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన వెకేషన్ టూర్ కి సంబంధించిన విశేసాలని మాత్రం ఫ్యాన్స్ తో పంచుకోవడం లేదు. చాలా లో ప్రొఫైల్ మెయింటైన్ చేస్తున్నారు. షూటింగ్ లు పూర్తవగానే ప్రభాస్ విదేశాలకు వెళ్లిపోతున్నారు.తనకు నచ్చిన దేశంలోని నచ్చిన స్పాట్ కి వెళ్లి అక్కడే ఎంజాయ్ చేస్తున్నారు. హ్యాపీగా రిలాక్స్ అవుతున్నారు. ఇంతకీ మన పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వెకేషన్ కి వెళుతోంది ఎక్కడికి? ఆయనకు అత్యంత నచ్చిన ఫేవరేట్ స్పాట్ ఏంటీ? ఇంతకీ ఆయన ఏ దేశం వెళుతున్నారు? అన్నది ఇప్పుడు అసక్తికరంగా మారింది. ప్రభాస్ షూటింగ్ లు వున్నప్పుడు మాత్రమే ఇండియాలో వుంటున్నారు. షూటింగ్ లు ప్యాకప్ అనగానే ఇటలీ వెళ్లిపోతున్నారట.అక్కడి ఫేవరేట్ స్పాట్ లో ఓ లావీష్ విల్లాని రెండ్ కి తీసుకున్న ప్రభాస్ మిగతా సమయాల్లో అక్కడే వుంటూ ఓ సాధరణ యువకుడిగా అక్కడి రోడ్లపై విహరిస్తూ పర్సనల్ లైఫ్ ని ఎంజాయ్ చేస్తున్నారట. ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ సైన్స్ ఫిక్షన్ ‘ ప్రాజెక్ట్ కె’. నాగ్ అశ్విన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీ లేటెస్ట్ షెడ్యూల్ ఇటీవలే పూర్తయిందట. దీంతో ప్రభాస్ విశ్రాంతి కోసం ఇటలీ వెళ్లడానికి రెడీ అవుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.ఇదిలా వుంటే ఇటీవల ప్రకటించిన జాతీయ పురస్కారాల్లో ‘ఆదిపురుష్’ దర్శకుడు ఓం రౌత్ రూపొందించిన ‘తానాజీ’ చిత్రానికి మూడు విభాగాల్లో అవార్డులు దక్కాయి. మరాఠీలో ‘లోకమాన్య ఏక్ యుగ్ పురుష్’ పేరుతో రూపొందిన సినిమాతో తొలిసారి దర్శకుడిగా పరిచయం అయిన ఓం రౌత్ ఆ తరువాత హిందీలో ‘తానాజీ’ మూవీతో అరంగేట్రం చేశారు. ఈ మూవీకి మూడు జాతీయ పురస్కారాలు దక్కిన నేపథ్యంలో హీరో ప్రభాస్ ఈ చిత్ర బృందానికి ప్రత్యేకంగా పార్టీ ఇవ్వబోతున్నారట. ఈ పార్టీని ప్రభాస్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయబోతుండటంతో ‘తానాజీ’ టీమ్ అంతా ఇక్కడికే రాబోతున్నారని తెలిసింది. పార్టీ తరువాతే ప్రభాస్ ఇటలీ వెళ్లనున్నారట. తిరిగి వచ్చాక ‘సలార్’ షూటింగ్ లో పాల్గొంటారని చెబుతున్నారు.

# ఆ సూపర్ స్టార్ మన స్టార్స్ ని తెగ వాడేస్తున్నాడుగా..!



బాలీవుడ్ సూపర్ స్టార్ ఆమీర్ ఖాన్ లాల్ సింగ్ చద్దా సినిమా సౌత్ లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. తెలుగు స్టార్ నాగ చైతన్య ఈ సినిమా లో ఉండటంతో సహజంగానే తెలుగు ప్రేక్షకుల అటెన్షన్ ను దక్కించుకుంది. పైగా ఈ సినిమా ను చిరంజీవి సాధ్యం అయినంత ఎక్కువగా ప్రమోట్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు.చిరంజీవి సమర్పిస్తున్న ఈ సినిమా లో సౌత్ స్టార్ విజయ్ సేతుపతి కూడా ఉండటంతో తమిళ ఆడియన్స్ కూడా ఈ సినిమా పై అంచనాలు.. ఆసక్తి పెంచుకున్నారు.తెలుగు లో ఈ సినిమా ను భారీ గా ప్రమోట్ చేయడం కోసం యూనిట్ సభ్యులను టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జున ఇంటర్వ్యూ చేసినట్లుగా తెలుస్తోంది. ఆమీర్ ఖాన్.. చిరంజీవి మరియు నాగ చైతన్య లను నాగార్జున ఇంటర్వ్యూ చేశాడని సమాచారం అందుతోంది.ఇంటర్వ్యూ రికార్డ్ చేయగా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు ఆ ఇంటర్వ్యూను తీసుకు రాబోతున్నట్లు తెలుస్తోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com